వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 235 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఫిబ్రవరి 2025 | వెల : రూ 10/-

# ఆత్మీయ తండ్రి రామకృష్ణ
# పాస్టర్ గారు ఇక లేరు



**"20 సంవత్సరాలుగా, దేవుని
అచంచలమైన సేవలో
కొనసాగారు
యేసుక్రీస్తు ప్రేమను మాటలలో
మాత్రమే కాకుండా,
దేవుని ప్రేమను చురుకుగా
ప్రదర్శిస్తూ, వారి ప్రాణాలను
అర్పించారు
మన ప్రియమైన ఆత్మీయ తండ్రి**

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 235 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఫిబ్రవరి 2025 | వెల : రూ 10/-


# కుదరని ఏకాభిప్రాయం

## మంత్రివర్గ కూర్పుపై తేల్చని అధిష్టానం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల రాక కోసమా?
- కాంగ్రెస్‌లో తీవ్ర పోటీ
- దీపాదాస్ మున్షీ కమిట్‌మెంట్‌ను కాదలేకపోయారా?
- ప్రాతినిధ్యం లేని ఆ 'నాలుగు జిల్లాలు' సవాల్‌గా సామాజిక సమీకరణాలు



–హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పదమూడు నెలలైనా మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం కుదరటం లేదు. రాష్ట్రానికి ముఖ్యమంత్రితో కలిపి 18 మంది మంత్రులకు అవకాశముంది. కానీ ప్రస్తుతం ముఖ్యమంత్రితో కలిసి 12 మంది మంత్రులు ఉన్నారు. మరో ఆరు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. మంత్రివర్గ విస్తరణ, మార్పులు, చేర్పులు పూర్తిగా ముఖ్యమంత్రి విచక్షణాధికారమే. అయినా రాజ్యాంగ బద్ధంగా సంక్రమించిన మంత్రి పదవులను ఖాళీగా ఉంచడమేంటన్న చర్చ జరుగుతున్నది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం చాలా సార్లు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినా తేల్చడం లేదనే

-మిగతా 2 లో



## యాదగిరీశుడికి స్వర్ణ గోపుర శోభ

- సీఎం రేవంత్ దంపతుల ప్రత్యేక పూజలు
- ఆదివారం దివ్య విమాన రాజగోపురానికి మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవం
- సీఎం పర్యటనకు దేవాదాయ శాఖ మంత్రి, కమిషనర్, మంత్రుల గైర్హాజరుపై చర్చ

భువనగిరి

భక్తుల కొంగుబంగారమై యాదగిరిగుట్టపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి బంగారు గోపుర ఆవిష్కరణ మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ అమృత ఘడియల కోసం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న భక్తజనకోటికి స్వర్ణమయ దివ్య విమాన రాజగోపురం దర్శనమిచ్చింది. ఐదురోజులుగా

-మిగతా 2 లో



# నేటి నుంచి ఏపీ అసెంబ్లీ

- ఉదయం 10 గంటలకు గవర్నర్ ప్రసంగంతో ప్రారంభం
- మొదటి రోజు వైసీపీ హాజరయ్యే అవకాశం

అమరావతి

ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభంకానున్నాయి. తొలిరోజు ఉదయం 10 గంటలకు ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించనున్నారు. ఈ సారి సమావేశాలకు భారీ భద్రతను ఏర్పాటు చేయనున్నారు. గవర్నర్ ప్రసంగం నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలుపుకుని 11మంది సభ్యులు శాసనసభ సమావేశానికి

-మిగతా 2 లో



## రేవంత్‌రెడ్డికి కంటి రెప్పలా బీజేపీ

- సుంకిశాల, ఎస్ఎల్‌బీసీపై అందుకే స్పందించట్లేదు
- సరైన సమయంలో బీజేపీలో చేరుతానన్నందుకే రేవంత్‌పై చర్యలు తీసుకోని కేంద్రం
- కాళేశ్వరంపై ఆగమేఘాలపై స్పందించి.. ఇప్పుడు మౌనం వెనుక మతలబు అదే: కేటీఆర్

హైదరాబాద్,

బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అన్నివేళలా కంటికిరెప్పలా.. రక్షణ కవచంలా నిలబడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాజకీయంగా ఢిల్లీలో కొట్లాడుతూ

-మిగతా 2 లో



## అవినీతి కేసులపై ప్రాథమిక దర్యాప్తు తప్పనిసరి కాదు

- సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ

అవినీతి నిరోధక చట్టం(పీసీఏ) కింద నమోదైన ప్రతి కేసులో ప్రాథమిక దర్యాప్తు తప్పనిసరి కాదని, అది నిందితుడికి కల్పించిన హక్కు కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పీసీఏ కింద నమోదయ్యే కేసులతో సహా కొన్ని ప్రత్యేక

-మిగతా 2 లో

# టన్నెల్‌లో టెన్షన్

- ఆ ఎనిమిది మంది కోసం కొనసాగుతున్న సహాయక చర్యలు
- ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలో ధ్వంసమైన ఆక్సిజన్ పైపులు
- సంఘటనా స్థలంలో పరిస్థితిని సమీక్షిస్తున్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు
- ఎన్డీఆర్ఎఫ్, సైనిక, హైడ్రా బృందంతో కలిసి సొరంగంలోకి వెళ్లిన మంత్రి జూపల్లి
- కుటుంబ సభ్యులకు ఫోన్‌లో సమాచారం చెప్పిన అధికారులు





మహబూబ్ నగర్

నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్‌లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సొరంగంలో మట్టి, నీరు భారీగా చేరడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. కృష్ణానది నుంచి మన్నెవారి పల్లి వరకు ఏర్పాటు చేస్తున్న ఈ సొరంగం పనుల్లో టన్నెల్ కూలిన సంగతి తెలిసిందే. ఇద్దరు ఇంజినీర్లు, ఇద్దరు ఆపరేటర్లు, నలుగురు కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. ఎన్డీఆర్ఎఫ్, ఆర్మీ, సింగరేణి రెస్క్యూ టీమ్, హైడ్రా తదితర సిబ్బంది రక్షణచర్యలు చేపట్టారు. 36 గంటలుగా అవిశ్రాంతంగా మట్టిలో కూరుకుపోయిన బాధితులను రక్షించడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. టన్నెల్ కూలడంతో

-మిగతా 3 లో





## జేఈఈ మెయిన్ 2025 పేపర్-2 ఫలితాల విడుదల

హైదరాబాద్,

జేఈఈ మెయిన్ 2025 పేపర్-2 ఫలితాలు ఆదివారం విడుదలయ్యాయి. అభ్యర్థులు తమ దరఖాస్తు సంఖ్య, పాస్‌వర్డ్‌తో స్కోర్‌కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) తెలిపింది. బీఆర్క్, బీప్లానింగ్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులు జేఈఈ మెయిన్ అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాల్ని చెక్

-మిగతా 2 లో

# రాష్ట్రంలో కొత్త లిక్కర్ బ్రాండ్లకు గ్రీన్ సిగ్నల్



- మార్చి 15 వరకు దరఖాస్తుల స్వీకరణ
- విధివిధానాలు ప్రకటించిన టీజీబీసీఎల్

హైదరాబాద్

మద్యం బ్రాండ్ల కొత్త విధానానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్) కొత్త కంపెనీల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. రాష్ట్రంలో రిజిస్టర్ కాని కొత్త సరఫరా దారుల నుంచి దరఖా స్తులను మార్చి 15 వరకు స్వీకరిస్తున్నట్టు వెల్లడించింది. ఇందుకు సంబంధించి విధివిధానాలను ప్రకటించింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో లేని విదేశీ, దేశీయ లిక్కర్, బీర్ కంపెనీలకు అవకాశం ఇవ్వనున్నారు నాణ్యత, ప్రమాణాలపై సెల్ సర్టిఫికేషన్

-మిగతా 2 లో


# 1971 తర్వాత పాక్, బంగ్లా మధ్య మళ్లీ ప్రత్యక్ష వాణిజ్యం



**ఇస్లామాబాద్:**
ఉమ్మడి పాకిస్థాన్ 1971లో విడిపోయిన తర్వాత మొదటిసారి పాక్, బంగ్లాదేశ్‌ల మధ్య అధికారికంగా ప్రత్యక్ష వాణిజ్య సంబంధాలు పునః ప్రారంభమయ్యాయి. పాకిస్థాన్ ఖాసిమ్ నౌకాశ్రయం నుంచి బంగ్లాదేశ్‌కు 50 వేల టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేయడానికి అనుమతించడంతో ఈ సంబంధాలు మొదలయ్యాయి. పాక్ వాణిజ్య కార్పొరేషన్ నుంచి ఈ బియ్యాన్ని కొనుగోలు చేయడానికి ఇరు దేశాల ప్రభుత్వాల మధ్య ఈ నెల మొదట్లో ఒప్పందం కుదిరింది. ఇరు దేశాల నౌకా వాణిజ్యంలో దీన్ని మైలురాయిగా ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ పత్రిక అభివర్ణించింది. షేక్ హసీనా పదవి నుంచి దిగిపోయాక బంగ్లా ప్రభుత్వంతో పాకిస్థాన్ సర్కారు చక్కని వాణిజ్య, దౌత్య సంబంధాలు కొనసాగిస్తున్నది.

## భారత ఎన్నికల్లో యుఎస్ నిధులు..

**–ట్రంప్ వ్యాఖ్యలు ఆందోళనకరం: జైశంకర్**



**హైదరాబాద్**
భారత ఎన్నికల్లో యుఎస్ నిధులను కేటాయించారన్న ట్రంప్ ఆరోపణలపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్ స్పందించారు. 'ట్రంప్ వ్యాఖ్యలు తీవ్ర కలవరపాటుకు గురిచేశాయి. భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం ఆందోళన కలిగిస్తోంది. USAID నిధులపై వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం తొందరపాటే అవుతుంది. పూర్తి విచారణ తర్వాతే దీనిపై అన్ని వివరాలు వెల్లడిస్తాం' అని ఆయన తెలిపారు.

## కేంద్రం నుంచి యూరియా రావట్లేదు

**–ఆందోళన వద్దు: తుమ్మల**



**హైదరాబాద్,**
కేంద్ర ప్రభుత్వం నుంచి కోటా మేరకు యూరియా రావడం లేదని, అందుకే రాష్ట్రంలో కొరత ఏర్పడిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటి వరకు కేంద్రం నుంచి 8.54 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 6.81 లక్షల టన్నులు మాత్రమే వచ్చినట్టు పేర్కొన్నారు. 1.73 లక్షల టన్నులు తక్కువగా వచ్చినట్టు వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఆదివారం యూరియా పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. కేంద్రం నుంచి యూరియా రాకపోయినా ఆందోళన వద్దని, మార్క్‌ఫెడ్ వద్ద ఉన్న నిల్వలను జిల్లాలకు సరఫరా చేస్తున్నామని, రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతంతో పోల్చితే యూరియా వినియోగం కూడా పెరిగిందని స్పష్టం చేశారు.

## ఉక్రెయిన్‌పై విరుచుకుపడ్డ రష్యా

**–గంటల వ్యవధిలో 267 డ్రోన్ దాడులు**
**–ఇరు దేశాల మధ్య యుద్ధానికి నేటితో మూడేండ్లు పూర్తి**

**మాస్కో,**
ఉక్రెయిన్–రష్యా యుద్ధం మొదలై సోమవారంతో సరిగ్గా మూడేండ్లు. ఈ క్రమంలో శనివారం రాత్రి ఉక్రెయిన్‌పై రష్యా డ్రోన్ దాడులతో విరుచుకుపడింది. ఉక్రెయిన్‌లోని వివిధ నగరాలే లక్ష్యంగా ఏకబిగిన వరుసగా 267 డ్రోన్ల వర్షం కురిపించింది. యుద్ధం మొదలైన తర్వాత ఉక్రెయిన్‌పై ఈస్థాయిలో రష్యా డ్రోన్ దాడులను చేపట్టడం



ఇదే మొదటిసారి. ఒకే రోజు రికార్డ్ స్థాయిలో 267 డ్రోన్స్‌ను ఉక్రెయిన్‌పై ప్రయోగించిందని, ఇందులో 138 డ్రోన్లను కూల్చివేససినటట్టు ఆ దేశ వైమానిక దళ అధికార ప్రతినిధి యూరీ ఇగ్నత్ చెప్పారు. రష్యా డ్రోన్ దాడుల్లో ఏమేరకు నష్టం వాటిల్లిందన్న వివరాల్ని ఆయన వెల్లడించలేదు.

# యూపీలో బరితెగిస్తున్న బీజేపీ నేతలు

**–లక్నోలో ఓ చోట యువకుడ్ని చితకబాదితే.. మరోచోట పూలవ్యాపారిపై మంత్రి మేనల్లుడి దౌర్జన్యం**
**–బెదిరించి మరీ రాజీ.. వీడియోలు వైరల్**



**లక్నో**
బీజేపీకి చెందిన నేత ఒక యువకుడ్ని దారుణంగా కొట్టాడు. వరుసగా పంచ్‌లు ఇచ్చాడు. కొందరు వ్యక్తులు జోక్యం చేసుకుని వారిని విడిపించేందుకు ప్రయత్నించారు. చివరకు వారిద్దరూ పోలీస్ స్టేషన్‌లో రాజీపడ్డారు. అయితే వారు కొట్టుకున్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీలో ఈ సంఘటన జరిగింది. కారులో ఉన్న బీజేపీ నేత సచిన్ శర్మ ఒక వ్యక్తితో కొంతసేపు మాట్లాడాడు. ఆ తర్వాత ఆయన కారు నుంచి కిందకు దిగాడు. అక్కడకు బైక్‌పై వచ్చిన ఒక వ్యక్తిపై దాడి చేశాడు. అతడ్ని కొట్టడంతోపాటు వరుసగా పంచ్‌లు ఇచ్చాడు. ఆ వ్యక్తి కూడా ప్రతిఘటించేందుకు తీవ్రంగా ప్రయత్నించాడు. కాగా, అక్కడున్న కొందరు వ్యక్తులు వీరిద్దరిని విడిపించేందుకు ప్రయత్నించారు. గాయపడిన ఆ వ్యక్తిని సచిన్ శర్మ వదిలిపెట్టాడు. ఈ ఫైట్ తర్వాత వారిద్దరూ స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. అయితే అక్కడ రాజీపడ్డారు. ఆర్థిక లావాదేవీల కారణంగా వారి మధ్య వివాదం తలెత్తిందని పోలీసులు తెలిపారు. వారిద్దరూ ఒక ఒప్పందానికి వచ్చారని, సమస్యను పరిష్కరించుకున్నారని చెప్పారు. ఒప్పందం కాపీని స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమర్పించినట్టు వివరించారు. ఈ నేపథ్యంలో ఎలాంటి కేసు నమోదు కాలేదని పోలీస్ అధికారి వెల్లడించారు. మరోవైపు బీజేపీ నేత సచిన్ శర్మ ఆ వ్యక్తిని దారుణంగా కొట్టి పంచ్‌లు ఇచ్చిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

**పూల వ్యాపారితో యూపీ మంత్రి మేనల్లుడి దౌర్జన్యం**
రద్దీగా ఉన్న వీధిలో యూపీ మంత్రి మేనల్లుడు, పూల వ్యాపారిపై దౌర్జన్యానికి దిగాడు. దీంతో ఒకరినొకరు కొట్టుకున్నారు. ఆ తర్వాత పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అక్కడ రాజీపడ్డారు. అయితే వారు కొట్టుకున్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఈ సంఘటన జరిగింది. ఫిబ్రవరి 22న బీజేపీకి చెందిన మంత్రి సోమేంద్ర తోమర్ మేనల్లుడు నిఖిల్ తోమర్, పూల షాపులతో ఇరుకుగా ఉన్న వీధిలో మహీంద్రా స్కార్పియోను డ్రైవ్ చేశాడు. ఎదురుగా ఈ ఆటో రావడంతో వాహనాన్ని నిలిపాడు. కాగా, వాహనం వెళ్లేందుకు దారి లేకపోవడంతో అక్కడున్న ఒక పూల వ్యాపారితో నిఖిల్ వాగ్వాదానికి దిగాడు. మాటా మాటా పెరుగడంతో ఇది ఘర్షణకు దారి తీసింది. దీంతో నిఖిల్ ఆ వ్యాపారిని కొట్టగా అతనూ ప్రతిఘటించాడు. ఆ వ్యాపారికి చెందిన మహిళ కూడా నిఖిల్‌పై తిరగబడింది. దీంతో ఒకరిని ఒకరు కొట్టుకున్నారు. ఆ తర్వాత నిఖిల్ తన వాహనంలో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. మరోవైపు ఈ సంఘటన తర్వాత ఇరువర్గాల వారు స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. పరస్పరం ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించారు. అయితే కొందరు వ్యక్తుల ప్రమేయంతో వారు రాజీపడ్డారు. ఈ నేపథ్యంలో ఎవరి నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

# యుద్ధానికి మూడేండ్లు

**– 267 డ్రోన్లతో రష్యా అతిపెద్ద దాడి**
**– రెండు లక్షల మందికి పైగా సైనికులు మృతి**



**మాస్కో:**
ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకు సోమవారానికి సరిగ్గా మూడేండ్లు. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌వ్యాప్తంగా పుతిన్ సేనలు మరోసారి విరుచుకుపడ్డాయి. ఏకంగా 267 డ్రోన్లు ప్రయోగించినట్టు కీవ్ ఆరోపించింది. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఒకేసారి ఈస్థాయిలో డ్రోన్లతో దాడులకు పాల్పడటం ఇదే మొదటిసారని ఉక్రెయిన్ ఎయిర్‌ఫోర్స్ కమాండ్ ప్రతినిధి యూరీ ఇగ్నాత్ తెలిపారు. అయితే, వాటిలో సగానికిపైగా కూల్చేసినట్టు చెప్పారు. ప్రాణనష్టం, తదితర వివరాలు తెలియాల్సి ఉందన్నారు.త

గత వారం వ్యవధిలో దాదాపు 1150 డ్రోన్లు, 1400కుపైగా గైడెడ్ ఏరియల్ బాంబులు, 35 క్షిపణులను ప్రయోగించిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. రష్యా రక్షణశాఖ సైతం తమ దేశంలోకి కీవ్ సేనలు 20 డ్రోన్లను ప్రయోగించాయనీ, వాటిని నాశనం చేసినట్టు తెలిపింది.

ఈ యుద్ధంలో ఇప్పటివరకు రెండు దేశాలకు చెందిన 2 లక్షలకు పైగా సైనికులు మరణించారు. దాదాపు 8 లక్షల మంది సైనికులు గాయపడ్డారు. ఉక్రెయిన్‌లో 10 మిలియన్లకు పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. వీరిలో, ఈ యుద్ధ విషాదంతో పోరాడిన 20 లక్షల మంది పిల్లలు ఉన్నారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత యూరప్‌లో జరిగిన అతిపెద్ద విపత్తుగా విశ్లేషకులు పేర్కొంటున్నారు. మరోవైపు, 'డిఫెండర్ ఆఫ్ ది ఫాదర్‌ల్యాండ్ డే' పురస్కరించుకుని రష్యా అధినేత పుతిన్.. సైనికుల త్యాగాలను స్మరించుకున్నారు. యుద్ధంలో పోరాడిన సిబ్బందికి పతకాలను ప్రదానం చేశారు.

**ప్రత్యేక మిలిటరీ ఆపరేషన్**
2022 ఫిబ్రవరి 24న 'ప్రత్యేక మిలిటరీ ఆపరేషన్' పేరుతో రష్యా యుద్ధాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. రష్యాతో ఉక్రెయిన్ సత్సంబంధాలు పెట్టుకోకుండా.. నాటో విస్తరణను నిలువరించే ప్రయత్నం చేయటమే యుద్ధానికి ప్రధాన కారణమైందని క్రెమ్లిన్ వర్గాలు తెలిపాయి. జెలెన్‌స్కీ తీసుకున్న నిర్ణయాలు వివాదస్పదంగా మారాయి. నాటో విస్తరణను నిలువరించే ప్రయత్నం, డాన్‌బాస్ విమోచనం, నాజీయిజం నిర్మూలన వంటివి తమ లక్ష్యాలుగా పుతిన్ ప్రకటించారు. మొదట్లో మాస్కో సేనలు దూకుడు కనబర్చినా.. అనంతరం పాశ్చాత్య దేశాల ఆయుధ సాయంతో జెలెన్‌స్కీ ఎదురుదాడికి దిగారు. అయితే రష్యా సేనల ముందు తలవంచకతప్పలేదు. ఈ మూడేండ్లలో ఇరువైపులా లక్షలాదిమంది సైనికులు మరణించారు, గాయపడ్డారు. కోట్ల డాలర్ల మేర ఆస్తినష్టం వాటిల్లింది. అయితే, ఇటీవల అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ పునరాగమనంతో యుద్ధం ముగింపు దిశగా ప్రయత్నాలు మొదలైనట్టు వైట్‌హౌస్ లీకులు ఇస్తోంది.

**పోప్ శాంతిసందేశం..**
తీవ్ర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పోప్ ఫ్రాన్సిస్.. రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి మూడేండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో శాంతి సందేశాన్ని విడుదల చేశారు. ఈ యుద్ధం ప్రారంభాన్ని.. మానవాళికి బాధాకరమైన సందర్భంగా పేర్కొన్నారు. "యుద్ధాల్లో ప్రాణాలు కోల్పోయినవారిని మనం గుర్తుంచుకోవాలి.

# ఫ్యూచర్ సిటీకి గ్రీన్ కారిడార్

**–శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి రావిర్యాల మీదుగా మెట్రో మార్గం**
**–క్షేత్రస్థాయిలో పర్యటించిన మెట్రో ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి**



**హైదరాబాద్**
ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీకి గ్రీన్ కారిడార్ మెట్రోను నిర్మించనున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి మెట్రో పరుగులు పెట్టేలా హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో రైలు సంస్థ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. హెచ్ఎండీఏ, టీజీఐఐసీతో కలిసి నిర్మించేలా ఈ ప్రాజెక్టును చేపట్టనుండగా, ఫ్యూచర్ సిటీకి అనువుగా గ్రీన్ కారిడార్ లను అభివృద్ధి చేయనున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి చేరుకునేలా కసరత్తు చేస్తున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో గ్రీన్ కారిడార్‌ను నిర్మించనున్నట్లుగా హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఎయిర్ పోర్ట్ నుంచి మీర్ ఖాన్ పేట్‌లో నిర్మాణంలో ఉన్న స్కిల్ యూనివర్సిటీ వరకు మెట్రో కారిడార్ డీపీఆర్ తయారీ కోసం జరుగుతున్న సర్వే పనుల నేపథ్యంలో%ా% కొంగరకలాన్ దాటి మెట్రో అధికారులతో కలిసి ఎండీ ఎన్వీఎస్ రెడ్డి క్షేత్ర స్థాయిలో పర్యటించారు. 40 కిలోమీటర్లు ఉండేలా.. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ఫ్యూచర్ సిటీ వరకు 40 కిలోమీటర్లు ఉండేలా నిర్మిస్తున్నారు. ఎయిర్ పోర్ట్ టెర్మినల్ నుంచి మొదలై మెట్రో రైల్ డిపో మీదుగా, ఎయిర్ పోర్ట్ సరిహద్దు గోడ వెంబడి ఎలివేటెడ్ మార్గంగా మన్సాన్ పల్లి రోడ్డు గుండా పెద్ద గొల్కోండ ఓఆర్ఆర్ ఎగ్జిట్‌కి చేరనుంది. బహదూర్ గూడలో ఒక అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తోడ్పడేలా బహదూర్ గూడ, పెద్ద గోల్కొండలలో రెండు మెట్రో స్టేషన్లను అత్యంత ఆకర్షణీయంగా అభివృద్ధి చేస్తామని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నుంచి తుక్కుగూడ ఎగ్జిట్ మీదుగా రావిర్యాల ఎగ్జిట్ వరకు దాదాపు 14 కిలోమీటర్ల పొడవునా.. ఈ మెట్రో మార్గాన్ని ఎలివేటెడ్ మెట్రో మార్గంగా ఓఆర్ఆర్‌లో మెట్రో రైలుకి కేటాయించిన ప్రాంతంలో తక్కువ ఎత్తులో నిర్మిస్తామన్నారు.

www.prajaswecha.com ప్రజా స్వేచ్ఛ PRAJA SWECHA

# కుదరని ఏకాభిప్రాయం

(మొదటి తరువాయి)

ఆరోపణలు న్నాయి. ఆయా రాష్ట్రాల ఎన్నికల్లో బిజీగా ఉండటం వల్ల మంత్రివర్గ విస్తరణ ఆలస్య మవుతున్నదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కానీ మంత్రి పదవుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల్లో తీవ్రమైన పోటీ నెలకొంది. దాన్ని సాధించుకునేందుకు ఎవరికి వారు పైరవీలు చేస్తున్నారు. అందు కోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు సిద్ధ పడుతున్నారు. కర్నాటక, కేరళ, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల నాయకులతో అధిష్టానానికి చెప్పిస్తున్నారు. రోజుల తరబడి ఢిల్లీలో మకాం వేస్తూ%ౌ%అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో అటు అధిష్టానం, ఇటు ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంకు కూడా మంత్రివర్గ విస్తరణ పెద్ద సవాల్‌గా మారింది. ఇన్‌చార్జీ మంత్రులు కూడా కొంత మంది ఎమ్మెల్యేల కోసం ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసింది. మొన్నటిదాకా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జిగా కొనసాగిన దీపాదాస్ మున్షీ కూడా మంత్రి పదవి ఇప్పిస్తానంటూ ఒకరిద్దరికి గట్టి హామీ ఇచ్చినట్టు ప్రచారం జరిగింది. ఈ విషయంలో ఆమెను కాదనలేక, ఎదురు చెప్పలేక%ౌ%ఆమె వెళ్లిపోయిన తర్వాత మంత్రివర్గ విస్తరణ చేద్దామన్న కోణం కూడా దాగి ఉందని మరో వాదన వినిపిస్తున్నది. దీపాదాస్ మున్షీ సిఫారసు చేసిన వారిలో పటాన్‌చెరు నేత నీలం మధుకు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిని చేయాలని పట్టుబట్టినట్టు తెలిసింది. రంగారెడ్డి జిల్లాకు చెందిన ఎమ్మెల్యే మల్‌రెడి రంగారెడ్డికీ ఆమె హామీ ఇచ్చినట్టు పార్టీ వర్గాలు అంటున్నాయి. ఆమె వైఖరిని రాష్ట్ర ప్రభుత్వం తప్పుపట్టింది. సామాజిక సమీకరణాలను బట్టి మంత్రులు ఎవరుండాలో, ఎవర్ని నియమించాలో స్థానిక పరిస్థితులను బట్టి తాము నిర్ణయించుకుంటామని చెప్పినట్టు సమాచారం. టికెట్ల విషయంలో కూడా దీపాదాస్‌పై అనేక ఆరోపణలొచ్చాయి. మంత్రివర్గ విస్తరణ జరుగక పోవడానికి మరో కారణం బీఆర్ఎస్ శాసనసభాపక్షం నుంచి ఎక్కువ మంది సభ్యులు కాంగ్రెస్‌లోకి వస్తారనే అంచనాలు. వారు కాంగ్రెస్ శాసనసభాపక్షంలో విలీనమైతే, వారిలో కొంత మందిని మంత్రివర్గంలో సర్దుబాటు చేయాల్సిన అవసరం రావొచ్చు అనే ముందు చూపుతో కూడా కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు మరో వాదన వినిపిస్తున్నది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 64 సీట్లు వచ్చాయి. దీంతో ఈ ప్రభుత్వం కూలిపోతుందంటూ బీఆర్ఎస్, బీజేపీ నేతలు పదే పదే ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే. దీన్ని నుంచి గట్టెక్కాలంటే కాంగ్రెస్ బలం పెంచుకోవాల్సిన అవసరం ఏర్పడింది. అందులో భాగంగా చేసిన ప్రయత్నాలతో బీఆర్ఎస్ నుంచి 11 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌కు అనుబంధంగా వ్యవహరిస్తున్నారు. వారిలో దానం నాగేందర్, కడియం శ్రీహరికి మంత్రిపదవులు వస్తాయనే ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ జరుగుతున్నది. కనుక కేసు విచారణ సమయంలో మంత్రిపదవులు ఇవ్వడం సాధ్యం కాదు.

అందుకే బెర్తులను నింపడం లేదని మరో వాదన. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణకు హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత ఏర్పడింది. ఆ దిశగా మంత్రివర్గ మార్పునకు డిమాండ్లు వస్తున్నాయి. ఇటీవల కులగణన, ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానం చేసింది. దీన్ని ఆసరాగా చేసుకుని బీసీ వాదాన్ని కాంగ్రెస్ బలంగా వినిపిస్తున్నది. ఆరు మంత్రిపదవుల్లో కనీసం ఒక మంత్రి పదవి అయినా ఇవ్వాలని భావిస్తోంది. ఖమ్మం మినహా ఉమ్మడి తొమ్మిది జిల్లాల నుంచి 17 మంది ఎమ్మెల్యేలు మంత్రిపదవి కోసం పోటీ పడుతున్నారు. అందులో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు ప్రాతినిధ్యం లేదు. ఈ జిల్లాల నుంచి ఇద్దరు చొప్పున తీవ్రంగా పోటీ పడుతున్నారు. మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి ఒక్కొక్కరికి మాత్రమే ప్రాతినిధ్యం ఉన్నది. గ్రేటర్ హైదరాబాద్‌లో కంటోన్మెంట్ తప్ప ఎక్కడా హస్తం గెలువలేదు. ఆ జిల్లా నుంచి ఎమ్మెల్సీ పదవులిచ్చి మంత్రిపదవి ఇస్తారనే ప్రచారం జరుగుతున్నది. అయితే ఇప్పుడే మంత్రిపదవులు ఇస్తే తమ నాయకుడికి పదవి ఇవ్వాలనే అసంతృప్తి స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యక్తమయ్యే అవకాశం ఉందని పార్టీ భావిస్తున్నది.

# టన్నెల్‌లో టెన్షన్

(మొదటి తరువాయి)

ఆక్సిజన్ పైపులు ధ్వంసమయ్యాయి. దాంతో సొరంగంలో ఇరుక్కున్న బాధితులకు శ్వాస తీసుకోవడం కష్టమని తెలుస్తోంది. ఘటనా స్థలానికి చేరుకున్న మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు. 8 మంది బాధితులను క్షేమంగా రక్షించేందకు శాయశక్తులా కృషి చేస్తున్నామని మంత్రులు తెలిపారు. సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సైతం ఘటనా స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లోకో ట్రైన్‌లో సొరంగంలోకి వెళ్లిన మంత్రి జూపల్లి ఎన్డీఆర్ఎఫ్, సైనిక బృందాలతో పాటు మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా లోకో ట్రైన్‌లో సొరంగంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సొరంగం లోపలికి ఆక్సిజన్ పంపుతున్నామని, వాటర్ తోడేసే పనులు నిరంతరం సాగుతున్నాయని వెల్లడించారు. రెస్క్యూ టీమ్‌లు రాత్రి నుంచి అక్కడే పని చేస్తున్నాయని చెప్పారు. కూలిన మట్టి, నీరు చేరడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోందన్నారు. వాటిని తొలగించే పనిలో సహాయక బృందాలు శ్రమిస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే టన్నెల్ బోర్ మిషన్ వరకూ సహాయక బృందాలు చేరుకున్నాయని, కార్మికులను రక్షిస్తామని దీమా వ్యక్తం చేశారు.

**బాధిత కుటుంబాలను ఆదుకోవాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**

ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలో ప్రమాదవశాత్తు చిక్కుకున్న కార్మిక కుటుంబాలను కంపెనీ వారు, రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి. నల్లగొండ జిల్లాకు తాగునీరందించే లక్ష్యంతో నిర్మిస్తున్న ఎస్ఎల్బీసీ పనుల్లో ప్రమాదం విచారకరం. ఈ ప్రాజెక్టు పనులకు 2004లో ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జయప్రకాష్ అసోసియేట్ కంపెనీ 2005లో సొరంగ మార్గం పూర్తి చేస్తామని అగ్రిమెంట్ చేసుకుంది. నాలుగేండ్లలో పూర్తి చేయాల్సిన సొరంగాన్ని 20 ఏండ్లయినా పూర్తి చేయలేదు. సొరంగం పూర్తయితే నల్లగొండ జిల్లాకు సాగు, తాగునీరు అందుతుంది. ఆలస్యం కావడం వల్ల ప్రాజెక్టు ఖర్చు రూ.4600కోట్లకు పెరిగింది. ముఖ్యంగా 8 మంది ప్రాణనష్టానికి దారితీసింది. గత ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో జరిగిన ఈ నష్టానికి కార్మికులు బలయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పనులు పూర్తి చేయడానికి పూనుకున్నారు. జూలకంటి వెంట రాష్ట్ర కమిటీ సభ్యులు పోతం రాజు, నాగర్ కర్నూల్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పర్వతాలు, నాయకులు వెంకటేశ్వర్లు, ఆనంద్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

**వారిని సురక్షితంగా బయటికి తీయాలి : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**

శ్రీశైలం ఎడమ గట్టు సొరంగ మార్గం ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మందిని క్షేమంగా బయటికి తీసుకురావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత పదేండ్లుగా పట్టించుకోకుండా ఉన్న శ్రీశైల సొరంగ మార్గాన్ని త్వరిత గతిన పూర్తిచేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సంతోషకరమని తెలిపారు. టన్నెల్ పనులు ప్రారంభించేముందు టన్నెల్ బోర్ మిషన్ (టీబీఎం) ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి అనుమతులు ఇవ్వాల్సిన లాజికల్ సర్వే అధికారుల ఏమరపాటు వల్లనే ఈ ఘటన జరిగిందొచ్చని అభిప్రాయపడ్డారు. శ్రీశైలం రిజర్వాయర్ లోని నీరు టన్నెల్ కాంటూర్ లెవెల్ కంటే ఎక్కువగా ఉండటం వల్ల 14 కిలోమీటర్ల నుంచి 19.500 కిలోమీ టర్లలో ఊట నీరు వస్తుందనీ, ఈ ప్రాంతంలో గ్రానైట్, రాతిశిల కంటే మట్టి ప్రాంతం ఎక్కువగా ఉండడం ఈ ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. ఊట నీరు రిజర్వాయర్ నుంచి రాకుండా కట్టడి చేయాలని కోరారు. ఇంజనీరింగ్ నిపుణుల సలహాలు తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా సత్వరమే పనులు పూర్తిచే యాలని కోరారు. టన్నెల్ లోపల ఎప్పుడు ఆక్సిజన్ సిలిండర్లను అందుబాటులో ఉంచి పనులు నిర్వహించాలనీ, ఈ ఘటనపై నిపుణుల కమిటీని వేసి విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు.

**సొరంగంలో చిక్కుకున్న వారి గురించి గవర్నర్ ఆరా : నాగర్ కర్నూల్ కలెక్టర్‌కు ఫోన్**

సొరంగం కూలిన ఘటనలో చిక్కుకున్న వారి యెగ క్షేమాలపై రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆరా తీశారు. ఆదివారం నాగర్‌కర్నూల్ కలెక్టర్‌కు ఫోన్ చేసి సహాయ చర్యలను అడిగి తెలుసుకున్నారు. సొరంగంలో చిక్కుకున్న వారిని సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు చేస్తున్న ప్రయత్నాలను కలెక్టర్ ఈ సందర్భంగా గవర్నర్‌కు వివరించారు. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్ఎఫ్), స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్‌డిఆర్ఎఫ్), ఆర్మీ, నిపుణులు సహాయక చర్యల్లో చురుగ్గా నిమగమై ఉన్నాయని పేర్కొన్నారు. సొరంగంలో చిక్కుకున్న వారిని సురక్షితంగా తిరిగి రప్పించేందుకు అన్ని విధాలా కృషి చేయాలని గవర్నర్ అధికారులను ఆదేశించారు.

# యాదగిరీశుడికి స్వర్ణ గోపుర శోభ

(మొదటి తరువాయి)

జపతపాదులు, హోమాలు, పారాయణలు, వేదమంత్ర పఠనంతో గుట్టపై నెలకొన్న ఉత్సవపూరిత వాతావరణం.. ఆదివారం మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంతో పతాకస్థాయికి చేరింది. ఈ వేడుకల్లో భాగంగా యాగశాలలో నిర్వహించిన మహాపూర్ణాహుతిలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు భక్తిప్రపత్తులతో పాల్గొన్నారు. అసలు ఘట్టమైన స్వామివారి స్వర్ణ దివ్య విమాన రాజగోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవం.. వానమామలై మఠం 31వ మధుర కవి పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో మొదలైంది. జీయర్ అనుమతితో ఆలయ ప్రధానార్చకుడు కాండూరి వెంకటాచార్యులు మహాకుంభ కలశాన్ని శిరసున దాల్చి ఐదు అంతస్తుల ఎత్తున ఉన్న స్వర్ణ గోపురం వరకూ సుమారు 126 మెట్లెక్కారు. సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు క్రతువులో పాల్గొని స్వామివారి స్వర్ణ విమాన గోపురాన్ని ఆవిష్కరించారు. 50.5 అడుగుల ఎత్తు, 10.759 చదరపు అడుగుల వైశాల్యంలో ఉన్న విమాన గోపురానికి స్వర్ణతాపడం చేసేందుకు..68 కిలోల బంగారాన్ని వినియోగించారు.

**మహోత్సవం కొనసాగిందిలా...**

ఉదయం 11.09 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు యాదగిరిగుట్ట పట్టణంలో వైకుంఠద్వారం వద్దకు.. అక్కడి నుంచి ఘాట్ రోడ్డు వెంట కొండపైన అతిథిగృహానికి చేరుకున్నారు. అక్కడ సంప్రదాయ దుస్తులు ధరించి లిఫ్ట్ ద్వారా తిరువీధిలోకి చేరుకుని యాగశాలను సందర్శించి మహాపూర్ణాహుతిలో పాల్గొన్నారు. 14 నదుల నుంచి సేకరించిన నదీ జలాలతో కూడిన కలశంతో ఉత్తర రాజగోపురం నుంచి దక్షిణ తిరువీధిలో ఏర్పాటు చేసిన మెట్లదారి నుంచి స్వర్ణ గోపురం వద్దకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన మెట్లెక్కి.. పూలతో అల్లిన తాడు సహాయంతో.. స్వర్ణ దివ్య విమాన (గాలి) గోపురాన్ని సీఎం 11.54 గంటలకు ఆవిష్కరించారు. అనంతరం సుదర్శన చక్రానికి నదీ జలాలతో మహాకుంభాభిషేక సంప్రోక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమం ముగిసిన వెంటనే అక్కడినుంచి త్రితల గోపురం ద్వారా ఆలయంలోకి ప్రవేశించారు. మెట్ల మార్గంలోని ఆంజనేయస్వామి, గండభేరుండ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు సీఎంకు పూర్ణకుంభ స్వాగతం పలకగా.. గర్భాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, అంతరాలయంలోని స్వయంభువులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు శేష వస్త్రాన్ని కప్పి ఆశీర్వచనం చేయగా.. ఆలయ ఈవో ఏ. భాస్కర్‌రావు లడ్డు ప్రసాదం, స్వామివారి చిత్రపటం, స్వర్ణ గోపుర జ్ఞాపికను అందజేశారు. అనంతరం సీఎం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. సీఎం వెంట ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, వేముల వీరేశం, బాలునాయక్, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్, జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఏపీ అసెంబ్లీ

(మొదటి తరువాయి)

హాజరు కానున్నట్లు సమాచారం. టీడీపీసభ్యులందరూ పసుపు షర్టులు, మహిళలు పసుపు చీరెలు ధరించి సమావేశాలకు రానున్నారు. ఉదయం 9.45గంటలకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు శాసనసభలోకి ప్రవేశించనున్నారు. గవర్నర్ ప్రసంగంలో 2047 విజన్‌కు సంబంధించిన అంశాలను వివరంగా పేర్కొనే అవకాశముంది. శాసనసభ, శాసనమండలిలో సభ్యులు ఎలా వ్యవహరించాలనే అనే అంశంపై జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అధ్యక్షతన ఆదివారం సాయంత్రం మంగళగిరి పార్టీ కార్యాలయంలో విధి విధానాలు వివరించారు. సమావేశ ఏర్పాట్లకు సంబంధించి ఆదివారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమరాజు, సీఎస్ విజయానంద్, ఏపీ డీజీపీ హరీశ్ కుమార్‌గుప్తాతో సమావేశం నిర్వహిం చారు. గవర్నర్ ప్రసంగం తొలిరోజు ఉన్న నేపథ్యం లో సభ్యులందరూ ఉదయం 9.30గంటల కల్లా సభ్యులందరూ సభకు హాజరుకా వాల్సిఉంటుందని శాసనసభ స్పీకర్ తెలిపారు. ఎమ్మెల్యేల వ్యక్తిగత సహాయకులు, అధికారుల వ్యక్తిగత సహాయకుల (పీఏ)కు అసెంబ్లీలోకి ప్రవేశం ఉండదని ఈ విషయంలో సభ్యులు సహకరించాలని స్పీకర్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రిని కలిసే సందర్శకులు, ప్రతినిధులు శాసనసభ ప్రాంగణంలో అనుమతించరు. సీఎంను కలవాలనుకునే వారు సీం కార్యాలయంలోనే భేటీ కావాల్సి ఉంటుంది. శాసనసభ భద్రతపై ప్రత్యేక దృష్టిపెట్టాలని పోలీస్‌శాఖను స్పీకర్ ఆదేశించారు.

**1200మంది పోలీసులతో భద్రత:**

శాసనసభ సమావేశాల నేపథ్యంలో అసెంబ్లీకి సంబంధించి 1200మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేస్తున్నారు. గుంటూరు డిఐజితో పాటు గుంటూరు, పల్నాడు ఎస్పీలు, విజయవాడ నుంచి ఒకరిద్దరు డిసిపిలు, 10మంది డీఎస్పీలు, 50మంది సిఐలు, 100మంది ఎస్ఐలతో పాటు సుమారు 1000మందికి పైగా కానిస్టేబుల్స్ విధులు నిర్వహించనున్నారు.

# అవినీతి కేసులపై ప్రాథమిక దర్యాప్తు తప్పనిసరి కాదు

(మొదటి తరువాయి)

కేసులలో ప్రాథమిక దర్యాప్తు వాంఛనీయం అయినప్పటికీ క్రిమినల్ కేసు నమోదు చేసేందుకు ఇది ముందస్తు అవసరం లేదా తప్పనిసరి కాదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఫిబ్రవరి 17న వెలువరించిన ఓ కేసు తీర్పునకు సంబంధించి జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం ఈ మేరకు స్పష్టం చేసింది.ప్రాథమిక దర్యాప్తు చేయడం వెనుక ప్రధాన ఉద్దేశం తమకు అందిన సమాచారంలోని నిజానిజాలను నిర్ధారించుకోవడం కోసం కాదని, అది చట్టప్రకారం నేరమా కాదా అని తేల్చుకోవడం కోసమేనని ధర్మాసనం తెలిపింది. తమకు సమాచారం అందచేసిన వ్యక్తి ఉన్నత అధికారి అయిన పక్షంలో ప్రాథమిక దర్యాప్తు చేయవలసిన అవసరం లేదని కోర్టు పేర్కొంది. 2024 మార్చిలో కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీలుపై సుప్రీంకోర్టు ఈ మేరకు తీర్పు ఇచ్చింది. పీసీ చట్టం కింద నేరానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ ఓ ప్రభుత్వ ఉద్యోగిపై కర్ణాటక లోకాయుక్త పోలీసు స్టేషన్‌లో దాఖలైన ఎఫ్ఐఆర్‌ను హైకోర్టు కొట్టివేయడాన్ని సవాలు చేస్తూ కర్ణాటక ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీలు చేసింది.

# రేవంత్‌రెడ్డికి కంటి రెప్పలా బీజేపీ

(మొదటి తరువాయి)

తెలంగాణలో మాత్రం బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అన్ని రకాల రక్షణలను కల్పిస్తూ ఆయనను కంటికిరెప్పలా కాపాడుతున్నదని దుయ్యబట్టారు. దాదాపు 15 నెలల కాలంలో ఇకడి కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ముఖ్యమంత్రి అనేక సామ్‌లకు పాల్పడుతున్నా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని తెలిపారు. నాడు కాళేశ్వరం ప్రాజెక్టు ప్రమాదంపై ఆగమేఘాల మీద స్పందించి కేంద్ర ప్రభుత్వ సంస్థలను రంగంలోకి దించి, విచారణల పేరుతో వేధింపులకు పాల్పడిన బీజేపీ ప్రభుత్వం ఇకడి కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో సుంకిశాల ప్రాజెక్టులో రిటైనింగ్‌వాల్ కూలిన ప్రమాదంతో పాటు తాజాగా ఎస్ఎల్‌బీసీ సొరంగంలో జరిగిన పెను ప్రమాదాలపై కనీసం స్పందించకపోవటం వెనుక అనేక అనుమానాలున్నాయని ఆదివారం ఎక్స్‌వేదికగా పేర్కొన్నారు. గతంలో ఎన్‌డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సెఫ్టీ అథారిటీ), ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్పందించిన విధంగా జరిగిన ప్రమాదాలపై విచారణ చేసి, కారణాలు కనుకొని ప్రజలకు వివరిస్తాయా? లేక ఎప్పటిలానే ఇకడి కాంగ్రెస్ ముఖ్యమంత్రిని కాపాడేందుకు ప్రయత్నం చేస్తాయా? అనే విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా రాహుల్‌గాంధీ బీజేపీపై విమర్శలు చేస్తూ పోరాటం చేస్తున్నట్టు చెప్పుకొని తిరుగుతుంటే తెలంగాణలో మాత్రం కాంగ్రెస్, బీజేపీ కలిసి పనిచేస్తున్నాయని అనేకసార్లు స్పష్టమైందని ఉదహరించారు.

# జేఈఈ మెయిన్ 2025 పేపర్-2 ఫలితాల విడుదల

(మొదటి తరువాయి)

చేసుకోవచ్చునని ఎన్‌టీఏ ప్రకటించింది. బీఆర్క్, బీప్లానింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు జనవరి 30న ఎన్‌టీఏ జేఈఈ మెయిన్ పరీక్షలను నిర్వహించింది. దేశవ్యాప్తంగా 291 నగరాల్లో, విదేశాల్లోని 12 నగరాల్లో నిర్వహించిన పరీక్షలకు లక్షలాది మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈనెల 22న ఎన్‌టీఏ తుది కీ విడుదల చేయగా, తాజాగా ఫలితాలను ప్రకటించింది. కాగా తొలి సెషన్‌లో సాధించిన పర్సంటైల్‌తో సంతృప్తి చెందని విద్యార్థులు మెరుగైన స్కోర్ కోసం సెషన్-2 పరీక్షలకు ఫిబ్రవరి 25లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

# రాష్ట్రంలో కొత్త లిక్కర్ బ్రాండ్లకు గ్రీన్ సిగ్నల్

(మొదటి తరువాయి)

సమర్పించాల్సి ఉంటుంది. ఇతర రాష్ట్రాల్లో ఎలాంటి ఆరోపణలు లేవని తెలుపుతూ దరఖాస్తుతో పాటు సేల్ సర్టిఫికేషన్ జతపరచాలని టీజీబీసీఎల్ తెలిపింది. కొత్త కంపెనీల నుంచి వచ్చిన దరఖాస్తులను పది రోజులపాటు అన్‌లైన్‌లో పెట్టనున్నారు. వాటిపై వచ్చిన అభ్యంతరాలపై విచారణ జరిపి అనుమతులపై నిర్ణయం తీసుకోనున్నారు. ఇప్పటికే రిజిస్టర్ కాబడి సరఫరా చేస్తున్న కంపెనీలు మాత్రం ప్రస్తుతం ఉన్న పద్ధతిలోనే కొత్త బ్రాండ్లకు దరఖాస్తు చేసుకోవచ్చు. తెలంగాణలో పలు కొత్త కంపెనీలు తమ ఉత్పత్తుల ను అమ్ముకోవడానికి గతంలోనే టీజీబీసీఎల్ కొందరికి అనుమతులు ఇవ్వడం జరిగింది. కానీ వాటిపై పలు ఆరోపణలు రావడంతో ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన కొత్త బ్రాండ్లను నిలిపివేసిన విషయం విధితమే.

## సంపాదకీయం

# సనాతనం చాటున బిజెపి చౌరబాటు

ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణ స్వీకారానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లతో ప్రధాని మోడీ ముచ్చట్లను దేశమంతా చూసింది. పవన్ విలాసంగా వినోదంగా స్పందించగా చంద్రబాబు వినమ్రంగా ప్రత్యేక గౌరవంతో ప్రతిస్పందించడం కూడా కనిపించింది. ఈ ఘట్టానికి ముందు పవన్ మూడు అడుగులు గుర్తు చేసుకోవాలి. దక్షిణాది తీర్థయాత్ర, మహాకుంభలో స్నానం-బిజెపి వ్యతిరేక నేతలపై దాడి, వెంటనే ఢిల్లీలో ప్రత్యక్షం కావడం ఒక వరుసలోవే. ఆ వేదికపై మోడీ ఆయనను అడిగిన ప్రశ్న కూడా మతానికి యాత్రలకు సంబంధించిందే. అచ్చంగా ఇలాగే మోడీ కూడా కేదారనాథ్ గుహలోనో అమరనాథ్‌లోనో ప్రత్యక్షం కావడం, ఢిల్లీ ఎన్నికల రోజే కుంభమేళాలో స్నానం చేసిన దృశ్యాలు ఇక్కడ గుర్తు చేసుకోవాలి. హిమాలయాలకు వెళతావా అని ప్రధాని అడగడం నిజానికి వెళ్లమని చెప్పడమే కావచ్చు. ఆ విధంగా చూస్తే ఇది కేవలం ఆంధ్రప్రదేశ్‌కే మాత్రమే పరిమితమైన సమస్య కాదు. కాస్త వెనక్కు వెళితే తిరుపతి లడ్డూ సమస్యపై ప్రాయశ్చిత్త దీక్ష, తొక్కిసలాట ఘటనపై క్షమాపణలతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సనాతన రాజకీయాల ప్రతినిధిగా ముందుకు రావడమేగాక ప్రభుత్వ పరంగా తన మాట ప్రత్యేకంగా వినిపించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ లతో సహా మిగిలిన వారు వ్యవహరించిన, మాట్లాడిన తీరుకు ఇది కొంత భిన్నం (తాజాగా శ్రీవారి ఆలయంలోనే ఉద్యోగిని దుర్భాషలాడిన కర్ణాటక బిజెపికి చెందిన టిటిడి సభ్యుడిపై మాత్రం ఇంకా స్పందించలేదు). చంద్రబాబు అనుభవంపై అపార గౌరవం ప్రకటిస్తూనే తన స్వంత ముద్ర కోసం పవన్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని టిడిపి నేతలు గట్టిగా చెబుతున్నారు. మూడు నాలుగు సందర్భాలలో హోంశాఖ పనితీరుపై వ్యాఖ్యానాలు, విసుర్లు సాగించడం కూడా యాదృచ్ఛికం కాదు. లోకేశ్ పాత్రపై పదేపదే చర్చ రావడం, ఆయన అనుయాయుల ప్రతిస్పందన కూడా ఇందులో భాగం కావచ్చు. ఆఖరుకు సీనియర్ మంత్రి అచ్చెన్నాయుడు కూడా లోకేశ్ మా తదుపరి నాయకుడని ప్రకటించేశారు. టిడిపి నేతలు మా వల్ల మళ్లీ అధికారంలోకి వచ్చి మమ్మల్నే నిర్లక్ష్యం చేస్తున్నారని కొందరు జనసేన నాయకులు అంటుంటే మీ 11 శాతం ఓటింగుకు మించిన పదవులు, వనరులు, ఫోకస్ ఇచ్చామని టిడిపి వర్గాలు కొన్ని అదే స్థాయిలో సమాధానమిస్తున్నాయి. పవన్ కళ్యాణ్ ప్రతి సందర్భంలోనూ మిగిలిన వారందరికీ అతీతుడుగా వున్నట్టు ఫోకస్‌లో వుండే ప్రయత్నం చేస్తున్నారని టిడిపిలో కీలక స్థానాల్లో వున్నవారే వ్యాఖ్యాస్తున్నారు.

### వ్యక్తుల మధ్య వైరుధ్యమేనా?

చంద్రబాబు నాయుడు అనేక కారణాల వల్ల పవన్‌కు అధికతర ప్రాధాన్యత కల్పించడంతో జాతీయ కార్యదర్శి లోకేశ్ ప్రచారం తగ్గుతుందనే భావం టిడిపిలో నెలకొంది. లోకేశ్ స్థానానికీ పవన్‌పై ఫోకస్‌కూ వైరుధ్యం వల్లనే భిన్న సంకేతాలు వస్తున్నాయని అనేక మంది అంటున్నా అదే ఏకైక సమస్య కాదు. ఎందుకంటే ఆ వారసత్వ వాస్తవం పవన్ కళ్యాణ్‌కే గాక దేశమంతటికీ తెలుసు. లోకేశ్ కన్నా ముందు నారా భువనేశ్వరిని రెండో స్థానంలోకి తేవాలనే బలమైన ఆలోచన కూడా టిడిపికి వుంది. ఇటీవల ఆ సంకేతాలు కనిపిస్తున్నాయి కూడా. అందువల్ల ఇది పవన్ రేపటి స్థానానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు. లోతైన రాజకీయ వ్యూహాత్మక కారణాలే దీనివెనక వున్నాయి. తన రాజకీయ భవిష్యత్తును బిజెపితో ముడి పెట్టుకున్న పవన్ సనాతన మంత్రాన్ని తీసుకోవడం, మోడీతో సహా బిజెపి నాయకత్వం ఆయనపై ప్రత్యేక దృష్టి పెట్టడం ఒక పథకం ప్రకారమే జరుగుతున్నది.

### టిడిపి కీ టెండర్

మోడీ ప్రభుత్వానికి పెద్ద మద్దతుదారు టిడిపి అయినా ఎ.పి కి కేంద్రం పెద్దగా ఒరగబెడుతున్నదేమీ లేదు. పైపెచ్చు కష్ట కాలంలో జగన్ నుంచి కాపాడి చంద్రబాబును మళ్లీ గద్దెక్కించినందుకు తమను మోయవలసిందేనన్న ఆలోచనలో బిజెపి వుంది. పురందేశ్వరి హయాంలో చంద్రబాబు తమ పార్టీని అదుపు చేస్తున్నారనే ఆగ్రహం బిజెపి నేతలది. కేంద్రంలో నడ్డా తర్వాతి అధ్యక్షుడు నిర్ణయమై ఆ తర్వాత ఎ.పి, తెలంగాణ బిజెపి అధ్యక్షుల నియామకం కూడా జరిగితేగానీ ఈ విషయంలో స్పష్టత రాదు. ఎక్కడైనా సరే పొత్తు పెట్టుకున్న పార్టీలను నెమ్మదిగా చప్పరించడం బిజెపి వ్యూహంగా వుంటోంది. ఇక్కడ వారికి పవన్ కళ్యాణ్ ఆకర్షణీయమైన తోడుగా వున్నారు. రజనీకాంత్, చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్‌ల కోసం ప్రయత్నించి విఫలమైన బిజెపికి ఇది చాలా ఇష్టమైన పరిణామం. నిజానికి చిరంజీవి కూడా తాను రాజకీయాల్లోకి రాదలుచుకోలేదంటూనే పవన్ తన ఆశలు నెరవేరుస్తాడని ప్రకటించారు. రాజకీయాల్లోకి రాకున్నా తను తలపెట్టిన పనుల కోసం పెద్దపెద్ద వారిని కలుస్తూనే వుంటానని కూడా స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలకు ముందు ఆయన సంక్రాంతి సంబరాల పేరిట ఢిల్లీలో మోడీతో కలసివుండటం, మరో తమ్ముడు నాగబాబుకు మంత్రి పదవి హామీ గుర్తు చేసుకుంటే మొత్తం ఆ కుటుంబం మోడీతో బంధం వేసుకున్న తీరు తెలుస్తుంది. తనతో పొత్తు పెట్టుకున్న పార్టీలను బిజెపి చప్పరించిన తీరు రాజకీయాలు తెలిసినవారందరికీ తెలుసు. అయినా దానికి రాయబారిగా పవన్ కళ్యాణ్ సిద్ధమైపోయారు. చంద్రబాబును మాజీ ముఖ్యమంత్రి జగన్ జైలుకు పంపించిన సమయంలోనే బిజెపి ఎ.పి అధ్యక్షురాలైన పురందేశ్వరితో పాటు లోకేశ్ అమిత్‌షాను కలసి ఒప్పందం కుదుర్చుకున్నారనే అభిప్రాయం వుంది. బిజెపితో కలిసినా ముస్లిం ఓట్లు కాపాడుకోవాలని చంద్రబాబు ద్వంద్వ వ్యూహం. కాగా చంద్రబాబు కుటుంబాన్నే శాశ్వతంగా మోయలేం గనక తమ విస్తరణ చూసుకోవాలనేది జనసేన వ్యూహం. ఆ ఆశలను వాడుకుని తను ఎదగాలనేది బిజెపి పథకం. పవన్ చాటున బిజెపి అల్లుకుపోతే ఎలా అనే ప్రశ్న టిడిపి నేతలది. పాలక పార్టీల ప్రయోజనాల ఘర్షణ దాంతోపాటే సామాజిక సమీకరణాల సంఘర్షణ వీటి వెనక వుందనేది కాదనలేని నిజం. బిజెపి మత రాజకీయాలు తెలిసినవే గానీ తమ మనుగడ కోసం దాన్ని అంటకాగడానికి సిద్ధమైన టిడిపి, ఈ కలయికతో తనకో స్థానం పొందిన జనసేన ఈ వ్యూహాల ఉచ్చులో రాష్ట్రాన్ని చిక్కిస్తున్న తీరే ఆందోళనకరమైంది.

# వికటించిన వీధి నాటకం!

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కూటమి ప్రభుత్వంపై దాడిని ఉధృతం చేస్తున్నారు. ఎనిమిది నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో ఎదురైన అనూహ్య పరాజయం నుంచి కోలుకున్న ఆయన తనదైన శైలిలో ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన మాటలు, చేష్టలు అదుపు తప్పుతున్నాయి. రాష్ట్రం విడిపోయిన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో తాను అధికారంలోకి వచ్చేసినట్టేనని అతి విశ్వాసంతో ఉండిన ఆయన ఓడిపోయారు. దీంతో జగన్‌రెడ్డి పనైపోయిందని భావించిన చంద్రబాబు నాయుడు ఆయనను పెద్దగా పట్టించుకోలేదు. దీంతో ప్రశాంత్ కిశోర్ మార్గదర్శకత్వంలో జగన్‌రెడ్డి అప్పటి చంద్రబాబు ప్రభుత్వంపై విష ప్రచారం చేశారు. వంచనతో కూడిన రాజకీయాలతో ప్రభుత్వంపై వ్యతిరేకతను ప్రజల్లో పెంచగలిగారు. ఫలితంగా 2019 ఎన్నికల్లో 151 సీట్లు సాధించి భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు. దీంతో చంద్రబాబు కథ అయిపోయిందని భావించిన జగన్‌రెడ్డి తనదైన శైలిలో కక్ష రాజకీయాలకు తెర లేపారు. తన సన్నిహితులు వారించినా వినకుండా అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబును అరెస్టు చేయించి జైల్లో పెట్టారు. అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీతో సత్సంబంధాలు ఉండటంతో జగన్‌రెడ్డి ఆడింది ఆట పాడింది పాటగా సాగింది. 2024 ఎన్నికల నాటికి పరిస్థితులు మారిపోయాయి. 2014 ఎన్నికల సందర్భంగా బీజేపీతో కలిసి పోటీ చేసినా, ఎన్డీయేలో భాగస్వామిగా ఉన్నప్పటికీ ప్రధాని మోదీకి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు మధ్య సత్సంబంధాలు ఉండేవి కావు. ఈ క్రమంలో చంద్రబాబు భారతీయ జనతా పార్టీకి దూరమయ్యారు. బీజేపీతో నేరుగా పొత్తు లేకపోయినా ఐదేళ్ల పాటు కేంద్రంలో ప్రభుత్వానికి జగన్‌రెడ్డి పూర్తి మద్దతు ప్రకటించారు. కేంద్రం కూడా జగన్‌రెడ్డికి అండగా నిలబడింది. 2014 ఎన్నికల్లో జాతీయ స్థాయిలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు కలిసి పోటీ చేసినా, ఆ తర్వాత వాటికి అంత ప్రాధాన్యం ఉండేది కాదు. 2019 ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి సొంతంగా మెజారిటీ లభించడంతో ప్రధాని నరేంద్ర మోదీ సర్వం తానై వెలుగొందారు. 2024 నాటికి పరిస్థితులు తలకిందులయ్యాయి. భారతీయ జనతా పార్టీకి సొంతంగా మెజారిటీ లభించలేదు. 2019 ఎన్నికల్లో తాను ఈసడించుకుని దూరం పెట్టిన తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకోవాలని ప్రధాని మోదీ స్వయంగా నిర్ణయించుకున్నారు. మూడవసారి తన నేతృత్వంలో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు తెలుగుదేశం పార్టీ మద్దతు కీలకమైంది. బిహార్‌లో



నితీశ్‌కుమార్ నాయకత్వంలోని జేడీయూ మద్దతు కూడా అవసరం అయినప్పటికీ ఇటీవలికాలంలో నితీశ్ ఆరోగ్యం క్షీణించడంతో కేంద్రంలో, ముఖ్యంగా ఎన్డీయేలో చంద్రబాబుకు ప్రాధాన్యం ఏర్పడింది. చంద్రబాబు కూడా 2019 నాటి అనుభవంతో ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలతో సత్సంబంధాలతో ముందుకు వెళుతున్నారు. గతానికి భిన్నంగా ప్రధాని మోదీ కూడా ముఖ్యమైన సందర్భాలలో ఎన్డీయేను ప్రాజెక్ట్ చేయడం మొదలుపెట్టారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చిన హరియాణా, మహారాష్ట్ర, ఢిల్లీ ముఖ్యమంత్రుల ప్రమాణస్వీకారోత్సవాలకు ఎన్డీయే నేతలను ప్రత్యేకంగా ఆహ్వానించారు. జాతీయ స్థాయిలో ఎన్డీయేకు పోటీగా రూపుదిద్దుకున్న ఇండియా కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. ఇండియా కూటమిలో బలంగా కనిపించిన కేజ్రీవాల్ ఢిల్లీ ఎన్నికల్లో ఓటమిపాలవడంతో భారతీయ జనతా పార్టీని ఇప్పుడు ఢీకొనగల నాయకులు జాతీయ స్థాయిలో కొరవడ్డారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తమ రాష్ట్రాలలో బలంగా ఉన్నప్పటికీ జాతీయ స్థాయిలో ప్రభావం చూపగల నాయకులు కాదు. ఈ క్రమంలో ప్రధాని తదుపరి టార్గెట్ మమతా బెనర్జీ కావొచ్చు. గతంలో భారతీయ జనతా పార్టీని మాత్రమే బలోపేతం చేయడానికి ప్రయత్నించిన ప్రధాని మోదీ ఇప్పుడు ఎన్డీయేను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టారు. ఈ క్రమంలో చంద్రబాబుకు మరింతగా ప్రాధాన్యం ఇస్తున్నారు. కేంద్రంలో తనకు పెరిగిన పరపతితో రాష్ట్రాన్ని గాడిన పెట్టడానికి చంద్రబాబు ప్రయత్నాలు మొదలెట్టారు. ఫలితంగా కేంద్రం నుంచి వివిధ పథకాలకు భారీగా ఆర్థిక సహకారం అందుతోంది. ప్రతిపాదిత పథకాలన్నీ కార్యరూపం దాల్చితే రాష్ట్రంలో అభివృద్ధి పుంజుకుంటుంది. లక్ష కోట్లకు పైగా నిధులు అందుబాటులోకి వస్తాయి.

### మా సీఎం వేరే...!

జాతీయ స్థాయి పరిణామాలను, కేంద్రంలో పెరిగిన చంద్రబాబు ప్రాధాన్యాన్ని పరిగణనలోకి తీసుకోకుండా కూటమి ప్రభుత్వంపై జగన్‌రెడ్డి దాడిని ఉధృతం చేశారు. ఈ క్రమంలో ఆయన ఎంచుకున్న రెండు కార్యక్రమాలూ బెడిసికొట్టాయి. ఒక కేసులో అరెస్టయిన వల్లభనేని వంశీని జైల్లో పరామర్శించిన జగన్‌రెడ్డి పోలీసులపై విరుచుకుపడ్డారు. వంశీని అరెస్టు చేసి జైల్లో పెట్టిన అధికారులు పదవీ విరమణ చేసినా తాము అధికారంలోకి వచ్చిన తర్వాత దుస్తులు ఊడదీసి నిలబెడతానని హెచ్చరించారు. దీనిపై పోలీసు అధికారుల సంఘం ఘాటుగా స్పందించింది. అధికారంలో ఉన్నప్పుడు విర్రవీగిన నందిగం సురేశ్, వల్లభనేని వంశీ వంటి వారిని పరామర్శించడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలనుకోవడమే జగన్‌రెడ్డి చేసిన తప్పు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు సతీమణి భువనేశ్వరిని దారుణంగా అవమానించిన వల్లభనేని వంశీపై ఇంకెప్పుడు చర్యలు తీసుకుంటారు? అని కూటమి ప్రభుత్వంపై మరోవైపు ఒత్తిడి పెరిగింది. చంద్రబాబు మెతక వైఖరి ప్రదర్శిస్తున్నారంటూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియాలో ఏకంగా పోస్టులే పెట్టారు. అయితే కార్యకర్తల వలె ఆవేశపడ కుండా చంద్రబాబు సమయం, సందర్భం కోసం వేచి చూశారు. కిడ్నాప్ కేసులో వంశీ చిక్కుకోగానే అరెస్టు చేయించారు. అధికారంలో ఉన్నప్పుడు గన్నవరంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై వైసీపీ దాడి సందర్భంగా ఫిర్యాదు చేసిన సత్యవర్ధన్ అనే వ్యక్తిని బెదిరించి ఫిర్యాదును ఉపసంహరింపజేయించిన వల్లభనేని వంశీ మొత్తంమీద చంద్రబాబు విసిరిన వలలో చిక్కుకున్నారు. ఈ క్రమంలో జైలులో ఉన్న వంశీని జగన్‌రెడ్డి పరామర్శించారు. వంశీపై తప్పుడు కేసు పెట్టి అన్యాయంగా అరెస్టు చేశారని జగన్‌రెడ్డి విమర్శించిన కొద్దిసేపటికే హైదరాబాద్‌లోని మై హోం బూజా అపార్ట్‌మెంట్‌లోని లిఫ్టులో సత్యవర్ధన్‌ను వెంటబెట్టుకొని వంశీ తీసుకువెళ్లిన వీడియో ఫుటేజ్‌ను మంత్రి కొల్లు రవీంద్ర మీడియాకు విడుదల చేశారు. దీంతో వంశీని అన్యాయంగా అరెస్టు చేశారన్న జగన్ ఆరోపణలకు విలువ లేకుండా పోయింది.

# హిందీ రుద్దొద్దు!

పదవీ వ్యామోహాలు కులమత భేదాలు/ భాషాద్వేషాలు చెలరేగే నేడు/ ప్రతి మనిషి మరియొకని దోచుకొనేవాడే/ తన సౌఖ్యం తన భాగ్యం చూచుకొనేవాడే' అంటాడు మహాకవి శ్రీశ్రీ. కుల, మత, భాషా, సాంస్కృతికంగా వైవిధ్యభరితమైన దేశం మనది. భాష జీవ, భౌతిక, సామాజిక, మనో వైజ్ఞానిక లక్షణాల సమాహారం. భిన్న భాషలు, భిన్న కులాలు, విభిన్న సంస్కృతులను ఐక్యం చేసే ఏకాత్మ మన భారతీయత. ఈ ఐక్యతను దెబ్బతీసేందుకు, ఏకాత్మ మూల వేరును పెకలించేందుకు మతోన్మాద శక్తులు శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. 2025 నాటికి భారత్‌ను హిందూ రాష్ట్రగా మార్చాలన్న ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాలో భాగమే బిజెపి తెరపైకి తెచ్చిన త్రిభాషా సూత్రం. దేశ వైవిధ్యాన్ని విచ్ఛిన్నం చేసే విధంగా దేశవ్యాప్తంగా హిందీ అమలు కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోంది. "హిందీ, హిందూ, హిందుస్థాన్" వంటి ఆర్‌ఎస్‌ఎస్ దృష్టి కోణాన్ని రుద్దడం ఆమోదయోగ్యం కాదు' అని సీతారాం ఏచూరి గతంలోనే చెప్పారు. 'దేశంలో అనేక భాషలున్నాయని, ఒకే భాషను దేశభాషగా పేర్కొనలేమని, ఉన్నత విద్యాసంస్థల్లో హిందీని ప్రధాన బోధనా భాషగా నిర్వహించలేమని' కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పష్టంగానే చెప్పారు. అయినా బిజెపి సామ దాన బేధ దండోపాలయాలను ప్రయోగిస్తూనే వుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చేనాటికి హిందీ యేతర భాషలు మాతృభాషగా గలవారి సంఖ్యే ఎక్కువ. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ అధికారికంగా గుర్తించిన 22 భాషల్లో హిందీ కూడా ఒకటి. అంతకు మించి హిందీకి ఎటువంటి ప్రత్యేకతనూ రాజ్యాంగం కల్పించలేదు. మరి హిందీకి కామన్ లాంగ్వేజ్ హోదా ఎప్పుడు వచ్చిందో కేంద్ర




ప్రభుత్వమే చెప్పాలి. ఇలాంటి ప్రమాదాన్ని ముందే ఊహించిన రాజ్యాంగ నిర్మాతలు 8వ షెడ్యూల్‌లో 14 భాషలను చేర్చారు. ఇవి తర్వాత 22కు చేరాయి. అనుసంధాన భాషగా ఇంగ్లీష్‌ను కొనసాగించారు. ఆధునిక శాస్త్ర సాంకేతిక అవసరాలను తీర్చేదిగా హిందీని అభివృద్ధి చేయాలని అంటూనే సంస్కృతీకరించేందుకు పూనుకున్నారు. 'కాలం చెల్లిన సంస్కృతంతో హిందీని సజీవం చేయాలనుకోవడం మొరటు ప్రయత్నం' అని భాషా నిపుణులు చెబుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చేనాటికి హిందీ రాష్ట్రాల్లో అవధి, భోజ్‌పురి, మైథిలి, మగధ వంటి భాషలు మాట్లాడేవారే అధికం. ఈ భాషల్లో సుసంపన్నమైన సాహిత్యం విలసిల్లింది. 'రామ్‌చరిత మానస్'ను తులసీదాస్ అవధి భాషలోనే రాశారు. ఇలాంటి సాహితీ సంపద కలిగిన భాషలన్నిటినీ హిందీలో కలిపేశారు. అయినా%ూ%హిందీ యేతర భాషలు మాట్లాడేవారు 60 శాతం పైగా వుండటం గమనార్హం. అయినా, హిందీని రాష్ట్రాలపై రుద్దుతూ పార్లమెంటరీ కమిటీ ప్రతిపాదన చేయడమంటే, దేశ వైవిధ్యంపై ప్రత్యక్ష దాడికి పూనుకోవడమే. గతంలో స్థానిక భాషలతో పాటు 'కర్డ్' అన్న ఆంగ్ల పదానికి బదులుగా 'దహీ' అన్న హిందీ పదం వాడాలని ఆహార భద్రతా ప్రమాణాల సంస్థ ఆదేశించడం%ూ%హిందీని బలవంతాన రుద్దడమేనని తమిళనాడు, కర్ణాటక ప్రభుత్వాలు 'నహీ టు దహీ' అనే నినాదాన్ని ముందుకు తెచ్చాయి. తాజాగా జాతీయ విద్యావిధానం (ఎన్ఈపి)లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు-కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదం తీవ్రరూపం దాల్చుతోంది. ఎన్ఈపి పేరుతో తమపై హిందీని బలవంతంగా రుద్దేందుకే ప్రయత్నిస్తున్నారని, రాష్ట్రానికి రావాల్సిన నిధులను నిలిపివేశారని తమిళనాడు గట్టిగా చెబుతోంది. స్థానిక మాతృభాషతో పాటు హిందీని అధికారిక భాషగా గుర్తించడం వల్ల స్థానిక యువతకు ఒరిగేదేమీ లేదని, మారుతున్న ప్రపంచానికి ఆంగ్లభాష అవసరం గురించి అన్ని రాష్ట్రాలూ చెబుతున్నాయి. ఇప్పటికే దేశంలోని విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్ర భయాందోళనలతో వున్నారు. యువతకు నష్టం జరిగే ఎలాంటి ప్రయత్నమూ సమాజానికి మేలు చేయదని విశ్లేషకులూ చెబుతున్నారు. గతంలో జరిగిన హిందీ వ్యతిరేక ఆందోళనల నుంచి బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా గుణపాఠం నేర్చుకుంటే దేశ ఐక్యతకు, భారతీయత బలోపేతానికి మార్గం సుగమం అవుతుంది. లేదంటే%ూ% దేశంలో భాషా బేధాలు తలెత్తే అవకాశం వుంది.

# ప్రజావాణి హెల్ప్ డెస్క్ ద్వారా స్వీకరణ.



**(ప్రజా స్వేచ్ఛ ఫిబ్రవరి 23 మెదక్.**
24-02-2025 సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే.ప్రజావాణి దరఖాస్తులు హెల్ప్ డెస్క్ ద్వారా స్వీకరణ ఎమ్మెల్సీ ఎన్నికల విధులు కేటాయించిన వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉందరు అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.24-02-2025 సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విజ్ఞప్తి చేశారు . ప్రజావాణి కార్యక్రమం పై కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు విధుల్లో నిమగ్నమై ఉన్నందున. అధికారులు ప్రజావాణికి అందుబాటులో ఉండరని తెలిపారు ప్రజలందరూ కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ లో ప్రజావాణి దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ఇట్టి విషయాన్ని ప్రజలందరూ గమనించి సహకరించాలన్నారు

# అక్రమంగా చేపలు పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**నిజాంపేట,మెదక్ జిల్లా,ఫిబ్రవరి 23 , (ప్రజా స్వేచ్ఛ**
నిజాంపేట మండలం బచ్చురాజ్ పల్లి గ్రామ శివారులో గల జడ్ చెర్వు లో అక్రమంగా చేపలు పడుతున్నా వారిపై మండల పోలీస్ స్టేషన్ లో గ్రామ మత్స్యకారుల ముదిరాజ్ సంఘం సభ్యులు పిర్యాదు చేశారు,ఈ సందర్భంగా మత్స్యకారుల ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ బచ్చురాజు పల్లి పరిధిలో గల జెడ్ చెరువులో కొందరు వ్యక్తులు అక్రమంగా చేపలు పడుతున్నారని వారికి చేపలు పట్టవద్దని అనేకసార్లు చెప్పిన వినటం లేదని వారి పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని నిజాంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు,ఈ చెరువులో చేపలు పట్టే హక్కు మత్స్యకారులకు మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్,దుర్గోళ్ల రాజు ,చంద్రశేఖర్, శ్రీను,రవి,మల్లేశం, లింగం,చంద్రం,స్వామి గ్రామ మత్స్యకార సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రేపే అకౌంట్లలోకి పీఎం కిసాన్ నిధులు..!!



**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ**
పీఎం కిసాన్ 19వ విడత నిధులను కేంద్ర ప్రభుత్వం రేపు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయనుంది. బిహార్లోని భాగల్పూర్లో జరిగే కార్యక్రమంలో పీఎం నరేంద్ర మోడీ నిధులు విడుదల చేస్తారు. దేశంలోని 9.8 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేయనున్నారు. కాగా తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 70 లక్షలకుపైగా రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది. రూ.1,460 కోట్లకుపైగా నిధులు విడుదల కానున్నాయి.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# న్యాయవాద పోరాటం

**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ**
న్యాయ స్వతంత్రత మా హక్కు మా గౌరవం సత్యం కోసం నిలవడమే మా వృత్తి మా ధర్మం సవరణ తెరల వెనక కుట్రలు కదులుతుంటే నిశ్శబ్దంగా నిలబడి చూడలేము నిర్వీర్యంచేస్తుంటే నిప్పులు చిమ్మకుండ ఉండలేము న్యాయవాద వృత్తి మా ఊపి మా జీవితాల ఉత్ప్రేరక సిరి అణిచివేతకు తలొగ్గదీ న్యాయ వాదం హక్కుల పోరాటం తప్పదంటదీ న్యాయ వేదం న్యాయం మెరుగుపరచే ముసుగులో మా హక్కుల తొక్కివేతను ఒప్పుకోము మా గొంతులను నొక్కివేసే ఏ చర్యను ఓర్చుకోము ఒక మెట్టు దిగితే వంద మెట్లు దిగాల్సిందే ఒకసారి మూగబోతే వంద ఏళ్ళు భరించాల్సిందే మన గళం వినిపించక తప్పదు మన హక్కుల రక్షణ కోసం పోరాడక తప్పదు సత్యాన్వేషణే మా ఆయుధం స్వరగాత్రమే మా అణ్వాస్త్రం మా వృత్తి మాకు దైవసమానం గుర్తుంచుకో..! మా ఐక్యతే మా బలము మా సమైక్యతే మాకు స్వర్ణ కిరీటము నేరాన్ని కప్పిపుచ్చే చట్టాలను మేము ఎన్నడూ ఒప్పుకోము సత్యాన్ని సమాప్తిచేసె మార్పులను మేము ఎన్నటికీ సహించబోము న్యాయవాద రంగంలో మరెవరి చొరబాటును ఉపేక్షించబోము మా కౌన్సిలు మాకే తప్ప మరెవరికోయని ఊహించలేము మా వృత్తిని మాకే వదిలేయాలి మా స్వయం ప్రతిపత్తిని కాదనక కాపాడాలి ఇదే మా కోరిక అదే మా పోరాట పథగీతిక అంతవరకూ న్యాయ పథంలో నడచే అడుగుల సడి ఆగిపోదు న్యాయవాద సమరంలో సత్యం ఓడిపోదు న్యాయవాద గౌరవాన్ని కాపాడే శక్తిని సమీకరిస్తాం న్యాయవాద వృత్తిని నిలబెట్టి ఐక్యతాప్రవృత్తిని నిరూపిస్తాం ఐక్యతే మన శక్తి అస్థిరపరిచే సవరణలపై న్యాయ పోరాటమే ప్రబలశక్తి ..!
**(అడ్వకేట్ సవరణ చట్టం 1961కు వ్యతిరేకంగా ..)**



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీలు..




**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలువురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. డీజీ అంజనీకుమార్, టీజీ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్తలను రిలీవ్ చేస్తూ, తక్షణమే ఆంధ్రప్రదేశ్లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు వెలువరించింది.
ఇక కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి రిలీవ్పై ఎన్నికల కమిషన్కు లేఖ రాయడం గమనార్హం. త్వరలో రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో ఈ బదిలీలకు ప్రాధాన్యం ఏర్పడింది. మొత్తానికి స్వల్ప మార్పులు, కీలక పోస్టింగ్లతో అధికారులను పునర్విభజించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇక ఏ అధికారి ఎక్కడి నుండి ఎక్కడికి బదిలీ చేశారన్న వివరాలు చూస్తే..
-పి. విశ్వప్రసాద్, ఐపీఎస్ (2005) : అదనపు కమిషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్, హైదరాబాద్ సిటీ నుంచి అదనపు కమిషనర్ ఆఫ్ పోలీస్, క్రైమ్స్, హైదరాబాద్ సిటీగా బదిలీ.
- డాక్టర్ బి. నవీన్ కుమార్, ఐపీఎస్ (2008): పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ఈ అధికారి, ఇప్పుడు తెలంగాణ సీఐడీ, హైదరాబాద్కు ఎస్పీగా నియమితులయ్యారు.
-డాక్టర్ గజరావు భూపాల్, ఐపీఎస్ (2008): డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, కోఆర్డినేషన్, తెలంగాణ, హైదరాబాద్ నుంచి జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్, సైబరాబాద్గా బదిలీ.
-డి. జోయెల్ డేవిస్, ఐపీఎస్ (2010): జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్, హైదరాబాద్ సిటీగా నియమితులయ్యారు.
-సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ (2020): గవర్నర్కు సహాయక అధికారి (ADC) గా తన హోదాను కొనసాగించనున్నారు.
- బి. రామ్ రెడ్డి, ఐపీఎస్ (2020): పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ఈ అధికారి, ఇప్పుడు తెలంగాణ సీఐడీ, హైదరాబాద్కు ఎస్పీగా నియమితులయ్యారు.
-చి. శ్రీధర్, ఐపీఎస్ (2020): పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ఈ అధికారి, తెలంగాణ ఇంటెలిజెన్స్ విభాగంలో ఎస్పీగా నియమితులయ్యారు.
ఎస్. చైతన్య కుమార్, ఐపీఎస్ (2020): పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న ఈ అధికారి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, ఎస్బీ, హైదరాబాద్ సిటీగా నియమితులయ్యారు.
ఈ మార్పులు తక్షణమే అమలులోకి వస్తాయని ప్రభుత్వం తెలిపింది. ఎన్నికల సమీపిస్తున్న



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# మెగా వైద్య ఉచిత ఆరోగ్య శిబిరం

**-సందర్శించిన అడ్డాకుల మండల మాజీ జెడ్పీటీసి ఎన్.రాజశేఖర్ రెడ్డి**

**(ప్రజా స్వేచ్ఛ ఫిబ్రవరి 23 అడ్డాకుల ప్రతినిధి**
దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండల కేంద్రంలోని అడ్డాకుల మండల మాజీ ఎంపీపీ ఎల్లగౌడ్ గారి కుమారుడు డాక్టర్ జీవీకేఆర్ గౌడ్ గారి,డాక్టర్ జీ వీ కే ఆర్ న్యూరో సూపర్ స్పెషాలిటీ మహబూబ్ నగర్ వారిచే నిర్వహించబడిన మెగా వైద్య ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించింది. నేడు అడ్డాకుల మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు పక్కన నిర్వహించిన మెగా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని అడ్డాకుల మండల మాజీ జెడ్పీటిసి నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి సందర్శించారు. పలువురు వైద్యులు శిబిరానికి వచ్చి



వైద్య సేవలు అందించారు. అడ్డాకుల మండలం లోని చుట్టుపక్కల గ్రామాలు పరిసర ప్రాంతాల ప్రజలు, రోగులు వైద్య సేవలు పొందారు పలు రకాల ఆరోగ్య సమస్యలు ఉన్న పేషెంట్లకు పరీక్షలను వైద్య నిపుణులు చేశారు. ఈ సందర్భంగా అడ్డాకుల మండల మాజీ జెడ్పీటిసి మాట్లాడుతూ, సేవా దృక్పథంతోనే ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని అన్నారు. మెగా వైద్య శిబిరాన్ని సందర్శించిన అనంతరం డాక్టర్ జి. వి.కే.ఆర్ న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో, ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. నిర్వాహకులతో కలిసి రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీపీ.ఎల్లగౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ ఖాజా గోరి, బొడ్డు రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి, మహేష్ యాదవ్,డి. శ్రీనివాస్ యాదవ్,కాటం శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాసులు,జహంగీర్ గోరి, బాబు, కృష్ణయ్య యాదవ్ తదితరులు

# జెసిబి యంత్రాల నిర్వహణ కు వినియోగదారులు సహకరించాలి

**- మైసయ్య గౌడ్**

(ప్రజా స్వేచ్ఛ ఫిబ్రవరి 23 వలిగొండ (ప్రతినిధి)



పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడంతో జెసిబి యంత్రాల నిర్వహణ చాలా కష్టంగా మారిందని జెసిబి యూనియన్ మండల అధ్యక్షుడు బొడిగె మైసయ్య గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు ఆదివారం వలిగొండ మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ చౌరస్తా వరకు జెసిబి యూనియన్ ఆధ్వర్యంలో జెసిబి లతో భారీ ర్యాలీ తీశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటే ధరలు పెరగడంతో యంత్రాల నిర్వహణ భారమైందని అన్నారు జీవనోపాధి కోసం యంత్రాలను నడుపుతున్న మరికొంతమందికి జీవనోపాధి కల్పిస్తున్నామని తెలిపారు ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా యంత్రాలను కొనుగోలు చేసి నిర్వహణ చేస్తున్నప్పటికీ ఖర్చుల భారం అధికమై కొందరు అప్పులలో కూరుకు పోతున్నారని పేర్కొన్నారు తమతో పాటు డ్రైవర్ మరో సహాయకునితో పాటు మరికొంతమందికి జీవనోపాధి కలుగుతుందనే ఉద్దేశంతో యంత్రాల నిర్వహణ చేస్తున్నామని గత కొద్ది రోజుల నుండి పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడంతో వచ్చే ఆదాయం తగ్గిపోవడంతో జెసిబి యంత్రాల నిర్వహణ భారమైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు నూతన ధరలకు అనుగుణంగా వినియోగదారులు జెసిబి యంత్రాలకు యజమానులకు సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జెసిబి యూనియన్ గౌరవ సలహాదారులు ఓర్సు అంజయ్య ఉపాధ్యక్షులు రేగు కొమురయ్య సెక్రటరీ గంధమల్ల నరేష్ కోశాధికారి కొల్లూరి నరేష్ మల్గ బాలరాజు మన్యం ప్రకాష్ రెడ్డి కలుకూరి నరేష్ బుంగ లక్ష్మయ్య రవ్వ నరేందర్ పడిగం లింగస్వామి వరికుప్పల నరసింహ రాజు జట్ట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ఉపయోగ పనులపై అధికారులు దృష్టి సారించాలి

**-తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి**

(ప్రజా స్వేచ్ఛ ఫిబ్రవరి 23 పెద్దమందడి ప్రతినిధి



వనపర్తి నియోజకవర్గం అభివృద్ధికి పూర్తి సహకారం నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడే ఎమ్మెల్యే మేఘారెడ్డి. వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులు ప్రజా ఉపయోగపరమైన పనులపై దృష్టి సారించి పనుల్లో వేగవంతం పెంచాలని,వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లవేళల సహకరిస్తానని,వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి,కష్టపడే తత్వం గల వ్యక్తి ఉన్నాడని ఆయన ప్రతిపాదించిన ప్రతి పనిని తాము ఆమోదించి మంజూరు చేసే విధంగా కృషి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలం,వెల్టూరు గ్రామంలో నూతనంగా నిర్మించే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రా నిర్మాణానికి,వ్యవసాయ శాఖ మంత్రితో పాటు,టూరిజం శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు,ఎంపీ మల్లురవి గార్లతో కలిసి,శాసనసభ్యులు మేఘారెడ్డి భూమి పూజ చేశారు అనంతరం వెల్టూరు గ్రామ చేనేత కాలనీలోని ఉన్ని పారిశ్రామిక సంఘం ను వారు సందర్శించి,చేనేత కార్మికులతో మాట్లాడారు,ఇక్కడ కార్మికులు తయారుచేసిన రగ్గులకు ఫినిషింగ్ కోసం హర్యానా వెళ్ళవలసి వస్తుందని ఆ ఫినిషింగ్ యూనిట్ను తమకు మంజూరు చేయవలసిందిగా శాసనసభ్యులు మేఘారెడ్డి, మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.అందుకు ఆయన సానుకులంగా స్పందించారు.ఉన్ని చేనేత పరిశ్రమలో పనిచేసే కార్మికులకు పనికి తగ్గ వేతనం అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభిని మంత్రి ఆదేశించారు అనంతరం జాతీయ రహదారి బుర్రవాగు స్టేజి నుంచి మోజర్ల గ్రామానికి వెళ్లే రహదారిలో నిర్మించే బ్రిడ్జిల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. పెద్దమందడి మండలంలో నిర్మించే 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, రాష్ట్ర ప్రణాళిక వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి,ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,జిల్లా కలెక్టర్ ఆదర్శ సూరబి, జిల్లా ఎస్పీ రావుల గిరిదర్, జిల్లా అదనపు కలెక్టర్,ఆర్డిఓ,డి.ఎస్.పి వెంకటేశ్వరరావు,డిసిసిబి డైరెక్టర్ ఎం. విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్. జగదీశ్వర్ రెడ్డి, వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కె.రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ తమ్మల రఘుప్రసాద్,గ్రామ ప్రస్తుత (మాజీ) సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి,సి.వెంకటేశ్వర్లు, డిఎస్.మహేష్,ఆర్.పెద్ద శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మార్వో ఎం సరస్వతి, ఎంపీడీవో వివిఎస్ సద్గుణ,ఆర్ఐ గణేష్,గట్టు యాదవ్,టైలర్ రవి, సుదర్శన్,జీఎల్ అనంతరెడ్డి, జిఎల్.మహేశ్వర్ రెడ్డి, వివేకానంద సాగర్, దిండు రవి, వడ్డే శేఖర్,డీలర్ శ్రీనివాస్,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ బీజేపీ కార్పోరేట్ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 28న ఢిల్లీలో ఆలిండియా సదస్సు ను జయప్రదం చేయండి

**-సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గడ్డం సదానందం**

(ప్రజా స్వేచ్ఛ ఆత్మకూర్ ఎం మండలంలో



ఆత్మకూర్(ఎం)ఫిబ్రవరి 23 అర్ఎస్ఎస్-బీజేపీ ఫాసిస్టు, కార్పోరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజం కోసం పోరాడాలని కోరుతూ సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఆలిండియా కమిటీ ఫిబ్రవరి 28, 2025న ఢిల్లీలో ఆలిండియా సదస్సును నిర్వహిస్తున్నది.ఈ సదస్సును జయ ప్రదం చేయాలని కోరుతూ దేశ వ్యాపితం గానూ, రాష్ట్రంలోనూ పార్టీ విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నది. ఢిల్లీలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం సదానందం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రధాని నరేంద్ర మోడి సబ్కా సాత్, సబ్కా వికాస్ అని ప్రగల్భాలు పలికి 10 సంవత్సరాల తర్వాత అది "కార్పోరేట్ కా సాత్, కార్పోరేట్ కా వికాస్"గా మారిపోయింది. ఈ 10 సంవత్సరాలలో జనవరి 31న విడుదల చేసిన ఆర్థిక సర్వే ప్రకారం "కంపెనీల లాభాలు 15 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి.అయితే నిజ వేతనాల్లో పెంపులేదు అని పేర్కొన్నది. కాని కార్పోరేట్ లాభాలు 22 శాతం పెరిగాయి. ఉపాధి 1.5 శాతం మాత్రమే. 4000 కంపెనీల ఆదాయం 6 శాతం పెరిగింది. అంటే మోదీ అభివృద్ధి కేవలం సంపన్నులకే అని స్పష్టమవుతున్నదని అన్నారు. ధనికుల-పేద ప్రజల మధ్య అసమానతలు మరింత పెరిగి పోయాయి. ప్రజల జీవన ప్రమాణాలు క్షీణించాయి. నిత్యావసరాల ధరలు పెరిగిపోయాయి. కనీస మద్దతు ధర లేదు. సామాన్య ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయింది. నిన్న ప్రకటించిన బడ్జెట్లో ప్రజానుకూలంగా లేదు. విద్య, వైద్యానికి జీడీపీలో 6 శాతం, 3 శాతం కేటాయించాలన్న డిమాండ్ కు స్పందన లేదు. పైగా ప్రజల మధ్య విద్వేషాలు పెంచుతున్నది. కుల, మతాలను ప్రేరేపించే వైపుగా సాగుతున్నది. ఆర్ఎస్ఎస్ పరివార్ శక్తులు మరియు మోడీ-3 ప్రభుత్వం లౌకికవాదంపై దాడులుచేస్తూ లౌకిక వాదాన్ని దెబ్బతీస్తున్నది. వలస ప్రజలకు బేడీలు - ఉచితాలపై అనుచిత ప్రసంగాలు:- దేశ భక్తిని నిండా పులుముకున్న చందంగా మాట్లాడే మోడీ, బీజేపీలు అమెరికా నుండి అక్రమ వలస ప్రజలను బేడీలు వేసి, యుద్ధ విమానాల్లో తరలించినా, నోటి నుండి ఒక్క మాట రాలేదు. పైగా "నాక్లోజ్ (ఫ్రెండ్" అని మాట్లాడటం దుర్మార్గమన్నారు. ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలను ఉచితాలని మాట్లాడుతున్నారు.కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 28న డిల్లీలో నిర్వహించే సదస్సును విజయవంతం చేయాలని అన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష

(ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజపేట, ఫిబ్రవరి 23

రాజపేట మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన వివిధ తరగతుల ప్రవేశ పరీక్ష పీజీ సెట్ -2025 ప్రశాంతంగా ముగిసింది. ప్రవేశ పరీక్ష నిబంధనల ప్రకారం సౌకర్యాల మధ్య విద్యార్థులు ప్రవేశ పరీక్షలో పాల్గొన్నారు. 253 విద్యార్థులకు గాను 232 మంది విద్యార్థులు హాజరయ్యారు.ఇందులో బాలురు 158 మంది, బాలికలు 74 మంది హాజరయ్యారు.17 మంది బాలురు నలుగురు బాలికలు గైరహాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపరిడెంట్ ఎం. వేణు ప్రసాద్ తెలిపారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



(ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజపేట,ఫిబ్రవరి 23

రాజపేట మండలం జాల గ్రామానికి చెందిన ఠాగూర్ వినోద్ సింగ్ రమాదేవి దంపతుల ప్రథమ కుమార్తె వైశాలి ఠాగూర్, ఠాగూర్ సుశీల్ సింగ్ ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆశీర్వదించారు. రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ లతోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# బేగంపేటలో విద్యార్థులకు ఉచిత భగవద్గీత శ్లోకాల బోధన



(ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజాపేట,ఫిబ్రవరి 23

రాజపేట మండలం బేగంపేట గ్రామంలో వేణుగోపాల స్వామి వారి ఆలయంలో ప్రతి ఆదివారం పిల్లలకు భగవద్గీత శ్లోకాలను ఉచితంగా బోధించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బేగంపేట తో పాటు పరిసర గ్రామాల విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చెడదీపు సత్యనారాయణ కోరారు. వివరాల కోసం 8247596137 నంబర్ కు ఫోన్ చేయాలని ఆయన కోరారు. భగవద్గీత శ్లోకాల పటణం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా ఆసక్తి చూపాలన్నారు.

# తెలంగాణ రాష్ట్ర హైకోర్టు లో న్యాయవాధులు హజరై తమ ఐక్యత చాటాలి



హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ

ఫిబ్రవరి 25న తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రాంగన0 లో రాష్ట్రం లో నెలకొనిఉన్న అన్ని బార్ అసోసియేషన్ల కార్యవర్గ సభ్యులు మరియు న్యాయవాధులు హజరై తమ ఐక్యత చాటాలని రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గులగారి కృష్ణ పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 19వ తేదీన ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ పైన రిట్ పిటిషన్ను WP.no . 5149/2025 దాఖలు చేసింది, బార్ అసోసియేషన్ల బై లాస్ ప్రకారం రెండు సంవత్సరాల కాలపరిమితికి ఎన్నికలు నిర్వహించుకునె ప్రక్రియకు తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ జోక్యం చేసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరింది. గౌరవ జిస్టిస్ బంగారం విజయసేన్ రెడ్డి గారి దర్మాసనం విచారనజరిపి బార్ కౌన్సిల్ వారిని 25/2/2025 నాడు తమ సమాదానం కౌంటర్ దాఖలా చెయమని ఆదేశించింది. కావున ఫిబ్రవరి 25న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న బార్ అసోసియేషన్ల కార్యవర్గ సభ్యులు మరియు న్యాయవాధులు అందరు హైకోర్టులో హజరై తమ ఐక్యత చాటాలని రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గులగారి కృష్ణ పిలుపునిచ్చారు.

# బిజినెస్

## ఏఐ ఫీచర్స్‌తో సూపర్ స్మార్ట్‌ఫోన్స్.. రూ.30 వేలలోపు ది బెస్ట్ ఇవే..!




వన్‌ప్లస్ నార్డ్ 4 ఫోన్ 8జీబీ +128 జీబీ వేరియంట్ ధర రూ. 29,999 నుంచి ప్రారంభమవుతుంది. ఈ ఫోన్‌లో ఇంటెలిజెన్స్ క్వాల్‌కామ్ ఏఐ-ఇంజిన్ ఆన్-డివైస్ ఏఐ ద్వారా ఆధారంగా పని చేస్తుంది లింక్ బూస్ట్, ఏఐ నోట్ సమ్మరీ, ఏఐ ఆడియో సమ్మరీ వంటి అనేక ఆసక్తికరమైన ఏఐ ఫీచర్లను అందిస్తుంది. ఆక్సిజన్ ఓఎస్, కలర్ ఓఎస్ వంటి అధునాతన ఫీచర్లు ఈ ఫోన్ సొంతంమోటరోలా ఎడ్జ్ 50 ప్రో 5జీ 8జీబీం128జీబీ వేరియంట్ ధర రూ. 29,190గా ఉంది. మోటరోలా ఎడ్జ్ 50 ప్రో ఫోన్ హాలో యూఐకు సంబంధించిన స్టాక్‌కు దగ్గరగా ఉంటుంది. ఈ ఫోన్ ఏఐకు సంబంధించిన చాలా సూక్ష్మమైన అప్లికేషన్‌తో వస్తుంది. ఇప్పటివరకు ఎడ్జ్ 50 ప్రోలోని ఏఐ ప్రాసెసింగ్‌ను మెరుగుపరచడానికి, అలాగే వీడియోలను స్థిరీకరించడానికి ఉపయోగించవచ్చు.పోకో ఎక్స్ ప్రో స్మార్ట్ ఫోన్ 8జీబీ ం256 జీబీ మోడల్ ధర రూ. 29,190 నుంచి ప్రారంభమవుతుంది. ఈ ఫోన్ అండర్-ది-హుడ్ ఏఐ ఆప్టిమైజేషన్‌లతో వస్తుంది. ఈ ఫోన్‌లో ఏఐ-ఆధారిత పనితీరు మెరుగుదల (ఫ్రీక్వెన్సీ మాడ్యులేషన్, థ్రెడ్ నిర్వహణ, వినియోగ దృశ్యాల ఆధారంగా ఉష్ణోగ్రత నియంత్రణ), ఏఐ -ఆధారిత సూపర్ రిజల్యూషన్ రెండరింగ్ (విజువల్స్‌లో అప్‌స్కేల్) విజువల్స్‌తో వస్తుంది.రియల్ మీ జీటీ 6టీ ఫోన్ 8జీబీం128 జీబీ మోడల్ ధర రూ. 29,440గా ఉంది. ఈ ఫోన్ నెక్ట్స్ ఏఐ ఫీచర్లతో ఆకట్టుకుంటుంది. ఈ ఫోన్ బ్యాక్ గ్రౌండ్ వర్క్ చాలా పర్‌ఫెక్ట్‌గా చేస్తుంది. ఏఐ ప్రొటెక్షన్ డిస్‌ప్లే, పార్టీ ట్రిక్స్ (ఎయిర్ గెస్చర్స్) వంటి ఫీచర్లు ఆకర్షిస్తాయి.

## అంతర్జాతీయ మార్కెట్ ఎఫెక్ట్.. బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే..



రెండ్రోజులుగా తగ్గుతూ వస్తున్న బంగారం ధరలు ఆదివారం స్థిరంగా కొనసాగుతున్నాయి. పసిడి ధరలను అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితి, రాజకీయ, భౌగోళిక ఉద్రిక్తతలు వంటివి ప్రభావితం చేస్తుంటాయి. ఈ నేపథ్యంలో కొన్ని నెలలుగా గోల్డ్ ధరలు ఆకాశాన్ని అంటాయి. నూతనంగా ఎన్నికైన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన నిర్ణయాలతో బంగారానికి భారీగా డిమాండ్ ఏర్పడింది. ట్రంప్ నిర్ణయాలతో స్టాక్ మార్కెట్లు కుప్పకూలిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీంతో పసిడిని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్న మధుపరులు దాన్ని అధికంగా కొనుగోలు చేస్తున్నారు. అందుకే ఒక్కసారిగా డిమాండ్ ఏర్పడి బంగారం రేట్లు అమాంతం పెరిగిపోతున్నాయి. (23-02-2025) ఉదయం 06:30 గంటల సమయానికి దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.78,769 కాగా, 24 క్యారెట్ల తులం పసిడి ధర రూ.85,930గా ఉంది. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.79,026 ఉండగా.. 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ.86,210గా ఉంది. మరోవైపు వెండి ధరలూ స్థిరంగా కొనసాగుతున్నాయి. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.96,280 గా ఉంది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో కేజీ వెండి ధర రూ.96,600 వద్ద కొనసాగుతోంది. అలాగే దేశ ఆర్థిక రాజధాని ముంబైలో కిలో వెండి రూ.96,450కు చేరింది.

**ప్రధాన నగరాల్లో బంగారం (22, 24 క్యారెట్ల) ధరలు..**

చెన్నై- రూ.79,136, రూ.86,330
బెంగళూరు- రూ.78,962, రూ.86,140
కోల్‌కతా- రూ.78,797, రూ.85,960
భోపాల్- రూ.78,989, రూ.86,170
భువనేశ్వర్- రూ.78,925, రూ.86,100
తిరువనంతపురం-రూ.79,145, రూ.86,340
ముంబై- రూ.78,907, రూ.86,080
పుణె- రూ.78,907, రూ.86,080
జైపూర్- రూ.78,888, రూ.86,060
పట్నా- రూ.78,861, రూ.86,030

## చితికిన చిన్న షేర్లు



దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస పతనంతో చిన్న షేర్లు చితికి పోతున్నాయి. తక్కువ విలువ కలిగిన ఈ షేర్లలో అత్యధికంగా సాధారణ రిటైల్ మదుపర్లు ఎన్నో ఆశలతో పెట్టిన పెట్టుబడులు ఆవిరి అయిపోతున్నాయి. ఇటీవల నెలన్నర రోజులుగా వరుసగా పడిపోతున్న స్టాక్ మార్కెట్లు ఏ దశలోనూ కోలుకోకపోవడంతో ఇన్వెస్టర్లలో తీవ్ర నిరాశ నెలకొంది. కేవలం గడిచిన ఒక్క వారంలోనే 400 స్మాల్ క్యాప్ షేర్లు ప్రతికూల రిటర్న్‌లను ఇచ్చాయి. అందులో 23 షేర్లు రెండంకెల స్థాయిలో క్షీణించాయి. ఇందులో సూరత్‌వాలా బిజినెస్ గ్రూప్ షేర్ అత్యధికంగా 53 శాతం పతనమయ్యింది. ఇదే బాటలో బెస్ట్ అగ్రోలైఫ్ 31 శాతం, డీ డెవలప్‌మెంట్ ఇంజనీర్స్ 27 శాతం, పిటిసి ఇండిస్ట్రీస్ 21 శాతం చొప్పున నష్టపోయాయి. కేవలం ఐదు సెషన్లలోనే ఈ స్థాయిలో షేర్లు పడిపోవడంతో అందులో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లు బోరుమంటున్నారు. బిఎస్‌ఇ-500 విభాగంలో దాదాపు 225 షేర్లు నేల చూపులు చూశాయి. మహీంద్రా లాజిస్టిక్స్, కర్బోరుండమ్ యూనివర్సల్, వక్రంగీ, క్రెడిట్ అక్సెస్ గ్రామీన్, నాట్కో ఫార్మా, క్రిసిల్, మహీంద్రా అండ్ మహీంద్రా, జమ్నా ఆటో, ది ఇండియా సిమెంట్స్ షేర్లు అధిక పేలవ ప్రదర్శన కనబర్చిన వాటిలో ఉన్నాయి. నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 ఇండెక్స్ బేర్ గుప్పిట్లో చిక్కుకున్నాయి. దాదాపు 27 స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్ అన్నీ కూడా నష్టాలను చవి చూశాయి. ఎంతో ఆశగా చిన్న షేర్లు, మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు కలిగిన రిటైల్ మదుపర్లు ఊహించని నష్టాలతో కన్నీరుమున్నీరు అవుతోన్నారు. గడిచిన ఏడాది కాలం సిప్‌ల్లో ప్రతికూల రిటర్న్‌లు నమోదవుతున్నాయి. భారత్‌పై బరోబర్ సుంకాలు ఉంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన భారత మార్కెట్లను ఉక్కిరిబిక్కిరి చేస్తోన్న విషయం తెలిసిందే.

## పాకిస్తాన్‌పై భారత్ ఘన విజయం.. చాంపియన్స్ నుంచి ఆతిథ్య జట్టు అవుట్..!




పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. విరాట్ కోహ్లీ అజేయంగా సెంచరీతో అజేయంగా నిలిచాడు. విరాట్‌కు ఇది వన్డేల్లో 51వ సెంచరీ కావడం విశేషం. 111 బంతుల్లో 100 పరుగులు చేసి నాటౌట్ నిలిచాడు. ఇక శ్రేయాస్ అయ్యర్ హాఫ్ సెంచరీతో అలరించాడు. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లో రాణించిన టీమిండియా చాంపియన్స్ ట్రోఫీలో రెండో విజయాన్ని నమోదు చేసింది. పాక్ విధించిన లక్ష్యాన్ని టీమిండియా 42.3 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 244 పరుగులు చేసింది. ఐసీసీ టోర్నీలో మరోసారి పాక్‌పై టీమిండియా ఎదురేలేదని నిరూపించింది. ఈ ఓటమితో పాకిస్తాన్ చాంపియన్స్ ట్రోఫీ నుంచి దాదాపుగా వైదొలిగినట్లే.దుబాయి వేదికగా జరిగిన మ్యాచ్‌లో తొలుత పాకిస్తాన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌట్ అయింది. పాకిస్తాన్ ఇన్నింగ్స్‌ను బాబర్ ఆజం, ఇమామ్ ఉల్ హక్ తొలి వికెట్‌కు 41 పరుగులు జోడించారు. ఈ జోడిని హార్దిక్ పాండ్యా విడగొట్టాడు. పాండ్యా బౌలింగ్‌లో బాబర్ వికెట్ కీపర్ రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. 26 బంతుల్లో ఐదు ఫోర్ల సహాయంతో 23 పరుగులు చేసి బాబర్ అవుట్ అయ్యాడు. ఆ తర్వాత ఇమామ్ ఉల్ హక్ రన్ అవుట్ అయ్యాడు. 26 బంతుల్లో 10 పరుగులు మాత్రమే చేశాడు. 47 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన పాకిస్తాన్ ఇన్నింగ్స్‌ను సౌద్ షకీల్, కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. ఇద్దరూ మూడో వికెట్‌కు 104 పరుగులు జోడించారు. షకీల్ తన వన్డే కెరీర్‌లో నాల్గో అర్ధ సెంచరీ సాధించాడు. ఈ భాగస్వామ్యాన్ని అక్షర్ పటేల్ బ్రేక్ చేశాడు. రిజ్వాన్‌ను అక్షర్ క్లీన్ బౌల్డ్ చేశాడు. 77 బంతుల్లో మూడు ఫోర్లతో 46 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత పాకిస్తాన్ వరుస వికెట్లు కోల్పోయింది. కొద్దిసేపటికే షకీల్ 76 బంతుల్లో ఐదు ఫోర్లతో 62 పరుగులు చేసిన హార్దిక్ బౌలింగ్‌లో పెవిలియన్‌కు చేరాడు. తైబ్ తాహిర్ (4), సల్మాన్ అలీ ఆఘా (19) పరుగులు చేసి అవుట్ అయ్యారు. ఆ తర్వాత షాహిద్ ఆఫ్రిది డకౌట్ కాగా.. నషీమ్ షా 14, హారీస్ రవుఫ్ 8 పరుగులు చేసి అవుట్ అయ్యారు. కుల్దీప్ మూడు వికెట్లు, హార్దిక్ పాండ్యాకు మూడు, హర్షిత్ రాణా, అక్షర్, జడేజా తలో వికెట్ దక్కింది.

**ధాటిగా టీమిండియా బ్యాటింగ్..**

ఇక 242 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా 42.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది. కెప్టెన్ రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించగా.. ఆది నుంచే రోహిత్ శర్మ పాక్ బౌలింగ్‌పై ఎదురుదాడి చేశాడు. వరుస ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో షాహిన్ ఆఫ్రిది వేసిన ఫుల్ లెన్త్ బాల్‌కు క్లీన్ బౌల్డ్ అయ్యాడు. రోహిత్ 15 బంతుల్లో మూడు ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 20 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ఆ తర్వాత శుభ్‌మన్ గిల్‌తో కలిసి విరాట్ కోహ్లీ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. 52 బంతుల్లో ఏడు ఫోర్ల సహాయంతో 46 పరుగులు చేసిన గిల్ అవుట్ అయ్యాడు. రెండో వికెట్‌కు 69 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. గిల్ అవుట్ అయ్యాక బ్యాటింగ్‌కు వచ్చిన శ్రేయాస్ అయ్యర్ విరాట్‌తో కలిసి స్కోర్ బోర్డును పరుగులెత్తించాడు. ఈ క్రమంలోనూ విరాట్, అయ్యర్ ఇద్దరూ హాఫ్ సెంచరీలు పూర్తి చేశారు. ఇద్దరూ మూడో వికెట్‌కు 104 పరుగులు జోడించారు. 67 బంతుల్లో ఐదు ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 56 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. హార్దిక్ పాండ్యా (8), అక్షర్ పటేల్ (3నాటౌట్)తో కలిసి టీమిండియాను గెలుపు తీరాలకు చేర్చాడు. పాక్ బౌలర్లలో షాహిన్ ఆఫ్రిదికి రెండు, అబ్రార్, ఖుష్దిల్ షాకు చెరో వికెట్ దక్కాయి.

## బుమ్రాకు ఐసీసీ అవార్డుల ప్రదానం

భారత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా గత ఏడాదికి ఐసీసీ ప్రకటించిన అవార్డులను అందుకున్నాడు. భారత్-పాకిస్థాన్ జట్ల మధ్య ఆదివారం జరిగిన చాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ ప్రారంభానికి ముందు ఐసీసీ ఈ అవార్డులను అతడికి ప్రదానం చేసింది. 'క్రికెటర్ ఆఫ్ ద ఇయర్', 'టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్' పురస్కారాలకు బుమ్రా ఎంపికైన సంగతి తెలిసిందే. వెన్ను గాయానికి లోనైన బుమ్రా చాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. అయితే ఈ అవార్డులను స్వీకరించేందుకు బుమ్రా ఇక్కడకు విచ్చేశాడు. ఆ రెండు పురస్కారాలతోపాటు 2024.. టెస్ట్, టీ20 జట్లకు ఎంపికైన బుమ్రా మొత్తం నాలుగింటిని అందుకున్నాడు.



# స్పోర్ట్స్

## ఫుల్ ఫామ్‌లో విరాట్ కోహ్లీ.. పాక్‌పై హాఫ్ సెంచరీ




పాక్‌తో జరుగుతున్న మ్యాచ్ టీమిండియా ఆటగాడు విరాట్ కోహ్లీ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 62 బంతుల్లో హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. విరాట్‌కు ఇది వన్డేల్లో 74వ అర్ధ సెంచరీ. పాక్‌తో మ్యాచ్‌లో టీమిండియా విజయం వైపు దూసుకెళ్తున్నది. ప్రస్తుతం 27.1 ఓవర్లలో టీమిండియా రెండు వికెట్ల నష్టానికి 137 పరుగులు చేసింది. విరాట్ 54, శ్రేయాస్ అయ్యర్ 16 పరుగులతో క్రీజులో ఉన్నారు. విజయానికి టీమిండియా ఇంకా 103 పరుగులు చేయాల్సి ఉంది.

**4వేల పరుగులు చేసిన విరాట్..**

టీమిండియా ఆటగాడు విరాట్ కోహ్లీ వన్డేల్లో 14వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. వన్డేల్లో వేగంగా 14వేల పరుగులు చేసిన క్రికెటర్‌గా ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. కోహ్లీ 287 వన్డే ఇన్నింగ్స్‌లో 14వేలు పూర్తి చేసి.. టీమిండియా దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ రికార్డును అధిగమించాడు. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్తాన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 15 పరుగుల వ్యక్తిగత స్కోర్ చేసి.. ఈ మైలురాయిని అందుకున్నాడు. హారిస్ రవూఫ్ బోలింగ్‌లో ఫోర్ కొట్టిన విరాట్.. టీమిండియా మాజీ ప్లేయర్ సచిన్, శ్రీలంక ఆటగాడు కుమార సంగక్కరను అధిగమించాడు. సచిన్ టెండూల్కర్ 350 వన్డేల్లో ఈ ఘనత సాధించాడు. విరాట్ 287 వన్డేల్లోనే ఈ ఘనతను అందుకున్నాడు. వన్డేల్లో 14వేల కంటే ఎక్కువ పరుగులు చేసిన మూడో ఆటగాడిగా విరాట్ నిలిచాడు. వన్డేల్లో అత్యధిక పరుగులు పరుగులు చేసిన ప్లేయర్ సచిన్ రికార్డులకెక్కాడు. 463 వన్డేల్లో 44.8 సగటుత 18,426 పరుగులు చేశాడు. ఇందులో 49 సెంచరీలు, 96 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక శ్రీలంక ఆటగాడు కుమార సంగక్కర 404 వన్డేల్లో 42 సగటుతో 18,048 పరుగులు చేశాడు. ఇందులో 25 సెంచరీలు, 93 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. విరాట్ కోహ్లీ మొత్తం 299 మ్యాచుల్లో 57.8 సగటుతో 14వేల పరుగులు చేశాడు. ఇందులో 50 సెంచరీలు, 73 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.




# రీ రిలీజ్‌కి రెడీ అవుతున్న కార్తీ యుగానికి ఒక్కడు’

తమిళ నటుడు కార్తీ నటించిన క్లాసిక్ చిత్రాలలో ‘యుగానికి ఒక్కడు’(తమిళంలో ‘ఆయిరత్తిల్ ఒరువన్’) ఒకటి. సెల్వరాఘవన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని డ్రీమ్ వ్యాలీ కార్పొరేషన్ బ్యానర్‌పై ఆర్. రవీంద్రన్ నిర్మించారు. కార్తీ, రీమా సేన్, ఆండ్రియా జెరెమయ్యా ప్రధాన పాత్రల్లో నటించారు. హిస్టర్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్ అడ్వెంచర్ డ్రామాగా వచ్చిన ఈ చిత్రం 2010లో విడుదలై తమిళంతో పాటు తెలుగులో సూపర్ హిట్ అందుకుంది. అయితే ఇదే సినిమాను దాదాపు 15 ఏండ్ల సంవత్సరాల తర్వాత మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 1279 %ూణ%, 14వ శతాబ్దం, మరియు 2010 మూడు వేర్వేరు కాలాల్లో జరిగే కథను చూపిస్తుంది. కథ ప్రధానంగా చోళ సామ్రాజ్యం చుట్టూ తిరుగుతుంది. 1279లో చోళ రాజు తన రాజ్యాన్ని పాండ్యుల నుంచి కాపాడేందుకు తన కుమారుడిని తన ప్రజలను రహస్య స్థలానికి పంపిస్తాడు. అయితే కనిపించకుండా పోయిన చోళుల జాడని వెతకడానికి కార్తీతో పాటు శాస్త్రవేత్తలు పాండ్య వంశానికి చెందినవారు ఒక ప్రమాదకరమైన ప్రయాణం చేపడతారు. అయితే వీరు వెళ్లే క్రమంలో ఎదురైన ప్రమాదాలు ఏంటి. వీరందరూ చివరికి చోళుల జాడను కనిపెడతారా అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.




# నవ్వులు పూయించేలా సందీప్ కిషన్ ‘మజాకా’ ట్రైలర్

నటుడు సందీప్ కిషన్, రీతు వర్మ జంటగా నటిస్తున్న తాజా చిత్రం మజాకా. ఈ సినిమాకు మాస్ మహారాజ రవితేజతో ధమాకా వంటి బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు త్రినాధరావు తెరకెక్కిస్తున్నాడు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్ టైన్ మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఫిబ్రవరి 26న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం నుంచి తాజాగా మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. లవ్ & కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రానుండగా.. ఈ చిత్రంలో రావు రమేశ్, ‘మన్మథుడు’ ఫేమ్ అన్షు కీలక పాత్రలను పోషిస్తున్నారు.



# పెళ్లిలో స్పెషల్ అట్రాక్షన్ ..

## చీరలో ఆలియా అందాల హొయలు

అందాల ముద్దుగుమ్మ ఆలియాకు బాలీవుడ్ లోనే కాదు, టాలీవుడ్ లో కూడా మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. త్రిబుల్ ఆర్ సినిమాతో ఈ అమ్మడు మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. తాజాగా ఈ బ్యూటీ పింక్ శారీలో తన అందాలతో మతిపొగొట్టింది. సింపుల్ గానే కనిపిస్తూ కుర్రకారుకు పిచ్చెక్కించింది. శుక్రవారం బాలీవుడ్ నటి కరీనా కపూర్ రిలేటివ్, నటుడు ఆదర్ జైన్ వివాహం ప్రముఖ వ్యాపార వేత్త మ్యాన్ హ్యారీ అద్వానీ కుమార్తె అలేఖ అద్వానీతో జరిగింది. దీంతో ఈ వివాహ వేడుకకు చాలా మంది సెలబ్రిటీలు హాజరయ్యారు. ఇందులో భాగంగా బాలీవుడ్ బ్యూటిఫుల్ కపుల్ ఆలియా, రణ్ బీర్ కపూర్ కూడా ఈ పెళ్లికి హాజరయ్యారు. ఈ క్రమంలో నటి ఆలియా పింక్ కలర్ శారీలో చాలా స్పెషల్ గా కనిపించింది. పింక్ శారీలో చూడటానికి అందంగా కనిపించింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలను ఈ బ్యూటీ తన ఇన్‌స్టాలో షేర్ చేయడంతో అవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ వివాహ వేడుకకు రణ్ బీర్ కపూర్,బ్లాక్ సూట్ , ట్రౌజర్స్ వేసుకున్నాడు. వీరి జంట అక్కడున్నవారందరినీ ఆకర్షించింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ ట్రెండ్ అవుతున్నాయి.




# ఆ విషయంలో బాధగానే ఉంది

తాప్సీ పెద్ద కాపీ మాస్టర్.. తన సోదరి కంగనా రనౌత్‌ని ఇమిటేట్ చేస్తూ నటిస్తుంది.’ అని కంగనా సోదరి రంగోలి గతంలో మీడియా ముందు వ్యాఖ్యానించి పెద్ద దుమారం రేపింది. ఆ వ్యాఖ్యలపై ఇటీవల ఓ ఇంటర్వ్యూలో స్పందించింది తప్సీ. ‘ఆమెను అదేవిధంగా అనుకోనివ్వండి. నాకేం ఇబ్బంది లేదు. కంగనా ఎంతో టాలెంట్ కలిగిన నటి. ఆమెను కాపీ కొట్టానంటే సంతోషంగా స్వీకరిస్తా. ఒక వ్యక్తి ఎదుగుదలను, వ్యక్తిత్వాన్ని మాటలే నిర్ణయిస్తాయి.నేనైతే నాలా స్వశక్తితో ఎలాంటి నేపథ్యం లేకుండా ఎదిగిన అమ్మాయిని ఈ విధంగా విమర్శించను. కంగనాను కాపీ కొడుతున్నాను అన్నందుకు బాధలేదు కానీ.. కంగనాకు ఇచ్చినంత పారితోషికం నాకు రావడంలేదు. ఆ విషయంలో మాత్రం కాస్త బాధగా ఉంది.’ అంటూ అందంగా నవ్వేసింది తాప్సీ.

# భవనంలో ఒంటరిగా యువతి.. హారర్ సినిమాను మించి సస్పెన్స్.

ప్రస్తుతం హారర్, సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలకు మంచి రెస్పాన్స్ వస్తుంది. భాషతో సంబంధం లేకుండా ఇలాంటి జానర్ చిత్రాలు చూసేందుకు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తి చూపిస్తున్నారు. అనుక్షణం థ్రిల్లర్ విజువల్స్.. ఊహించని ట్విస్టులు.. సస్పెన్స్ ఉండే చిత్రాలకు ఫాలోయింగ్ రోజు రోజుకీ పెరుగుతుంది. ఈ క్రమంలోనే అటు ఓటీటీల్లో ఇలాంటి సినిమాలకు ఆదరణ కనిపిస్తుంది. అందుకే ఇప్పుడు మిమ్మల్ని ఆశ్చర్యపరిచే అలాంటి ఓ సినిమా కథ గురించి తెలుసుకుందాం. ఈ సినిమా దక్షిణాది నుంచి అత్యుత్తమ చిత్రాలలో ఒకటి.ఒక యువతి ఒంటరిగా భవనంలో నగ్నంగా చిక్కుపోతుంది. ఆమె అక్కడి నుంచి బయటపడాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తుంది. కానీ ఆమె ఎలా బయటపడుతుంది.. ? అదే ఆమె ముందున్న పెద్ద ప్రశ్న. అసలు ఆమె ఎవరు ? ఆ భవనంలోకి ఎలా వెళ్లింది.. ? ఊహించని పరిస్థితిలో ఎందుకు ఉండిపోయింది.. ? అనేది తెలియాలంటే ఈ సినిమాను చూడాల్సిందే. ఈ సౌత్ యాక్షన్ థ్రిల్లర్ సినిమా పేరు ఆడై. ఈ సినిమా స్త్రీ స్వాతంత్ర్యం తిరుగుబాటు ధోరణి, దానితో వచ్చే బాధ్యతలను తెలియజేస్తుంది. ఈ సినిమా కథ మొత్తం కామిని అనే అమ్మాయి చుట్టూ తిరుగుతుంది. ఆమె జీవితంలో ఎప్పుడూ భిన్నమైన మార్గాన్ని ఎంచుకుంటుంది. రాజీపడని, స్వార్థపరురాలైన అమ్మాయి. ఆమె తన తండ్రితో నివసిస్తుంది . చిన్న వయసులోనే తల్లి మరణిస్తుంది. కామిని ఒక టీవీ ఛానల్‌లో పనిచేస్తుంది. అక్కడ ఆమె సాహసోపేతమైన , సామాజిక సమస్యల ఆధారంగా కార్యక్రమాలను నిర్మిస్తుంది. ఆమె ప్రవర్తన, నిర్భయ స్వభావం చాలా మందిని బాధపెడుతుంది. స్నేహితులతో కలిసి రాత్రి పార్టీ చేసుకున్న తర్వాత, ఆమె ఉదయం భవనంలో ఒంటరిగా ఉంటుంది. ఆమె అక్కడికి ఎలా చేరుకుందో ఆమెకు ఏమీ గుర్తు



Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492